
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 06, జూన్ 2025 16 పేజీలు









## సిఎం హోదాలో జిల్లాకు..
# ఐదోసారి

### నేడు యాదాద్రి జిల్లాలో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన

**రూ.1500 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**ఆలేరు నియోజకర్గంలో తొలిసారి అధికారిక పర్యటన**


ప్రభాతవార్త - భువనగిరి


ముఖ్యమంత్రి హోదాలో ఎనుముల రేవంత్‌రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదో సారి పర్యటిస్తున్నారు. తొలి సారిగా జిల్లాలోని ఆలేరు నియొజవకర్గ పరిధిలో రూ.1500 కోట్ల పైచిలుకు అభివృద్ధి నిధులకు శంఖుస్థాపన చేయడానికి నేడు సిఎం రేవంత్‌రెడ్డి పర్యటించనున్నారు. సిఎం పర్యటనను పకడ్బందీ ఏర్పాట్ల నడుమ విజయవంతం చేయడం కోసం జిల్లా కలెక్టర్ ఎం.హన్మంతరావు, డిసిపి ఆకాంక్ష యాదవ్‌ల సారధ్యంలో సభా స్థలి ఏర్పాట్లు శరవేగంతో పూర్తి అయ్యాయి. గత మూడు పర్యాయాలు యాదాద్రి పుణ్యక్షేత్రం దర్శనంలో భాగంగా సిఎం పర్యటనలు కొనసాగగా, తొలి సారిగా భువనగిరి నియోజవకర్గంలో పర్యటించి

2 లో..

## బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

2వ పేజీలో..



2 లో..

# బడిబాటకు సమాయత్తం

**నేటి నుండి ఈ నెల 19 వరకు కొనసాగనన్న బడిబాట**

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి**

**విద్యార్థుల నమోదు పెంపునకు చర్యలు**

**గ్రామాల్లో రోజుకో కార్యక్రమం నిర్వహణ**

**విద్యార్థుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను వివరించనున్న ఉపాధ్యాయులు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. సర్కారు బడులను ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తయారు



## సిఎం హోదాలో జిల్లాకు ఐదోసారి..

(మొదటి పేజీ తరువాయి..)

పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. కాగా ఇదే జిల్లా పరిధిలోని ఆలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికై నేడు తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో రూ.కోట్ల విలువచేసే అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం ప్రజలనుద్దేశించి బహిరంగ సభలో సిఎం మాట్లాండేందుకు ఏర్పాట్లను జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. భద్రతా పరంగా ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రాచకొండ సిపి ఆదేశాల మేరకు భువనగిరి డిసిపి ఆకాంక్ష యాదవ్ సారథ్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

**సిఎం పర్యటనపైనే గంపెడు ఆశలు..**

నేడు ఆలేరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డిపై నియోజవకర్గ ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ప్రధానంగా ఆలేరు నియోజకవర్గ పరిధిలోని గుండాల మండలంలో అతుకుల, గతుకుల బొంతలుగా మారిన జామచెట్ల బావి క్రాస్ రోడ్డు నుంచి తుర్కలశాపురం, గుండాల వయా పెద్దపడిశాల మీదుగా దేవరుప్పల క్రాస్ రోడ్డు వరకు గుండాల వయా గంగాపురం మీదుగా సూర్యాపేట జనగామ రోడ్డు, సీతారామపురం క్రాస్ రోడ్డు నుంచి వయా మరిపడిగ మీదుగా సూర్యాపేట జనగామా రోడ్డు. సీతారాం పురం నుంచి వయా వెల్మజాల మీదుగా బొమ్మిమయిపెల్లికి వెళ్లే రోడ్లకు నిధుల వరదలు కురిపిస్తారని సిఎం పర్యటనపై ఆశలు పెంచుకున్నారు. ఈ మండలంలోని వ్యవసాయ సాగునీటి వనరులకు పెద్ద దిక్కు అయిన నవాబుపేట రిజర్వాయర్ పనులకు, గుండాల వయా నూనెగూడెం నుంచి సీతారాంపురం వెళ్లే, తుర్కలశాపురం వయా బంజర్‌బావి మీదుగా బండ్ల కొత్తపల్లి వెళ్లే గ్రామాల మీదుగా బిక్కేరు వాగులపై బ్రిడ్జీల నిర్మాణం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. అలాగే బీబీనగర్ మండలం రుద్రవెల్లి–పోచంపల్లి మండల కేంద్రాల మధ్య నుంచి ప్రవహించే మూసీ నదిపై నిర్మించే బ్రిడ్జీ నిర్మాణం కోసం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో నిధుల లేమితో అసంపూర్తిగా మిగిలిపోయిన రెండో ఘాట్ రోడ్డు, కొండ కింద బస్టాండ్, దుకాణాల సముదాయాలు అసంపూర్తిగా నిల్చిపోయాయి. రామన్నపేట, ఆత్మకూర్ ఎం, మోత్కూరు, ఆలేరు మండలాల పరిదిలో ప్రధాన రోడ్లు గతుకుల రోడ్డుగా మారి ప్రజలు నరక యాతను అనుభవిస్తున్నారు. ఆలేరు, మోత్కూరులో రెవిన్యూ డివిజన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్లు వెలువెత్తుతున్నాయి. నేటి సిఎం పర్యటనతో ఆలేరు రూపు రేఖలు మారేలా స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక చొరవ తీసుకుని సిఎం రేవంత్‌రెడ్డిచే వరాల జల్లు కురిపిస్తారని నియొజవకర్గ ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

**సిఎం పర్యటన షెడ్యూల్..**

మధ్యాహ్నం 2.20 నిమిషాలకు ఇంటి నుంచి బేగంపేట ఏయిర్ పోర్టుకు

మధ్యాహ్నం 2.40 నిమిషాలకు బేగంపేట ఏయిర్ పోర్టు నుంచి బయలు దేరుతారు

మధ్యాహ్నం 3.00 లకు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి హెలీక్యాప్టర్ ద్వారా చేరుకుంటారు

మధ్యాహ్నం 3.10 నిమిషాల నుంచి 3.25 వరకు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు

మధ్యాహ్నం 3.25 నిమిషాల నుంచి సాయంత్రం 4.40 నిమిషాల మధ్య కాలంలో ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభలో ప్రసంగం, సంక్షేమ పథకాల ప్రొసిడింగ్ల పంపిణీ

సాయంత్రం 4.45 నిమిషాలకు తిరిగి హెలీప్యాడ్ ద్వారా తిరుమలాపురం నుంచి బేగంపేట ఏయిర్ పోర్టుకు అక్కడి నుంచి తన నివాసానికి చేరుకుంటారు.



## బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

తుర్కపల్లి, జూన్ 5 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సీఎం బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం ఆయన సీఎం సభ ఏర్పాటు పనులను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 1500 కోట్ల విలువైన పనులకు సీఎం రేవంత్ రెడ్డి తిరుమలాపురం గ్రామంలో శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. సభ స్థలం పక్కనే శిలాఫలకాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇట్టి బహిరంగ సభ ఏర్పాటుకు గురువారం సిపి సుధీర్ బాబు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జెసిలు వీరారెడ్డి, భాస్కర్ రావు, ఆర్ అండ్ బి ఈ బాల ప్రసాద్, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాస్ పనులను పూర్తిస్థాయిలో పరిశీలన చేసినట్టు తెలిపారు. తిరుమలాపురం శివారులోని 30 ఎకరాల విస్తీర్ణంలో వేదిక వేసి పనులు ముమ్మరంగా చేసి పూర్తి చేసినట్టు తెలిపారు. హెలిపాడ్ కోసం 10 గుంటల స్థలాన్ని కేటాయించి కాంక్రీట్ తో సర్కిల్ ను ఏర్పాటు చేశారు. వర్షాకాలం కావడంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా నాలుగు రైన్ ప్రూఫ్ టెంట్లు వేశారు. మధ్యలో సబికులు వీక్షి ంచేలా రెండు పెద్దవి, రెండు చిన్నవి ఎల్ఈడి తెరలను ఏర్పాటు చేశారు. రెండు పార్కింగ్లో వీరారెడ్డిపల్లి, రెండు పార్కింగ్లు తిరుమలపూర్ వైపు చేశారు. స్టేజి పైన 100 మంది వీఐపీలకు కుర్చీలను ఏర్పాటు చేశారు. లబ్ధిదారులకు 20 వేల కుర్చీలను ఏర్పాటు చేశారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్షి ్మ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లబ్ధిదారులను 20,000 మందిని ఆ సభకు తరలిస్తున్నట్లు తెలిపారు. 30 వేల మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరవుతున్నారని తెలిపారు. 15 మంది లబ్ధిదారులకు సాంప్రదాయ దుస్తులతో వారికి ముఖ్యమంత్రి స్టేజి పైన ప్రొసీడింగులను అందజేస్తారు. పోలీసులు ప్రతిష్ట బంధ బస్సు ఏర్పాటు చేస్తున్నారు. ఐదుగురు డిఎస్పీలు, 12 మంది అదనపు డిఎస్పీలు, 20 మంది ఏసీపీలు, 50 మంది సీఐలు, 150 మంది ఎస్ఐలు, సివిల్, ట్రాఫిక్ తో కలిపి మొత్తం 1500 మంది పోలీసులు కట్టుదిట్టమైన రక్షణ కల్పించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు గంటల ఐదు నిమిషాలకు హెలికాప్టర్లో సభా స్థలానికి చేరుకుంటారని తెలిపారు. మూడు గంటల ఏడు నిమిషాలకు సీఎంకు పూర్ణకుంభంతో స్వాగం పలుకుతారు. 3 : 20 వరకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని అన్నారు. 3: 30 నిమిషాలకు ప్రభుత్వ విప్ బీర్ల స్వాగత ఉపన్యాసం చేస్తారు. 3 45 నిమిషాలకు మంత్రుల ప్రసంగం. 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు.

# బడిబాటకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలన్నదే ప్రభుత్వ లక్ష ్యం. ఈ క్రమంలోనే పాఠశాలల బలోపేతంపై ఫోకస్ పెట్టింది. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం ప్రతి సంవత్సరం అందజేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు పలు పథకాల కింద చర్యలు తీసుకున్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు తదితర సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తూ విద్యార్థుల్లో ఆంగ్లభాష పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రతి సంవత్సరము బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వేసవి సెలవల అనంతరం ఈనెల 12న పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి ఈ నెల 19 వరకు గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించేందుకు ఉపాధ్యాయులు సమాయత్తమవుతున్నారు. విద్యాశాఖ అధికారులు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. రోజుకో కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహించనున్నారు. విద్యార్థుల నమోదు పెంపు లక్ష ్యంగా బడిబాట నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలలు ప్రారంభానికి ముందు వారం రోజులపాటు బడిబాట జరుగుతుంది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో బడిబాట జరుగుతుంది. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక, 8 ప్రాథమికోన్నత, 217 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో నేటి నుంచి బడిబాట నిర్వహిస్తారు. ఈనెల 6న గ్రామసభలు అన్ని గ్రామాలలో నిర్వహిస్తారు. బడిబాట ఉద్దేశాన్ని ఉపాధ్యాయులు వివరిస్తారు. గ్రామస్తులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామ సభ నిర్వహించి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతారు. ప్రభుత్వపరంగా పాఠశాలల్లో అమలు చేస్తున్న పథకాలను తెలియజేస్తారు. ఈనెల 7న గ్రామాల్లో ఉపాధ్యాయులంతా ఇంటింటికి తిరుగుతూ బడి ఈడు పిల్లలను గుర్తిస్తారు. ఎక్కడైతే బడి ఈడు పిల్లలు ఉంటారో గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటారు. ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేస్తారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న పథకాలు, కల్పించిన సౌకర్యాలు, పదవ తరగతిలో సాధించిన ఉత్తీర్ణత శాతము తదితర అంశాలను కరపత్రాల్లో ప్రచురించి ఇంటింటి ప్రచారం చేస్తూ పంపిణీ చేస్తారు. అంగన్వాడి కేంద్రాలను సందర్శిస్తారు. అంగన్వాడి కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ తరగతులు జాయిన్ చేపిస్తారు. అదేవిధంగా మధ్యలో చదువు నిలిపివేసిన పిల్లలను గుర్తించి అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పిస్తారు. గ్రామాల్లో కొందరు పిల్లలు పరిస్థితుల ప్రభావంతో మధ్యలోనే చదువు మానేసి ఇతర పనులకు వెళ్తున్నారు. వారిని గుర్తించి భవిత కేంద్రాలకు పంపే లక్ష ్యంగా విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. ఈనెల 11న సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. ఆరవ తేదీ నుండి పదవ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాల పై సమీక్ష చేసి సాధించిన ప్రగతిని చర్చిస్తారు. సమీక్షలో ఎంతమంది విద్యార్థులను పాఠశాలల్లో చేర్పిస్తున్న విషయాన్ని కూడా నిర్ణయిస్తారు. ఈనెల 12న వేసవి సెలవల అనంతరము పాఠశాలలు పున ప్రారంభమవుతాయి. పండుగ వాతావరణం లో పాఠశాలలను ప్రారంభిస్తారు. పాఠశాలల ఆవరణలో మామిడి తోరణాలను అలంకరించి పండుగ వాతావరణన్ని కల్పిస్తారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజాప్రతినిధులతో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటారు. పాఠశాలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నందున వాటిని ప్రారంభిస్తారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తారు. ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం కూడా అందజేస్తారు. ఈనెల 13న సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తారు. గ్రామాల్లో పాఠశాలల్లో చేరే విద్యార్థులకు అక్షరాలను దిద్ద బెట్టి అక్షరాభ్యాసం చేస్తారు. ఆ తర్వాత బాలల సభ నిర్వహించి చదువు ప్రాధాన్యతను వివరిస్తారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులు అయినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని జీవితంలో మంచి స్థాయికి ఎదగవచ్చని సూచనలు ఇస్తారు. ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు సాగాలని పేర్కొంటారు. ఈనెల 16న ఎఫ్ ఎల్ ఎన్, ఎల్‌ఐపి దినోత్సవం నిర్వహిస్తారు. కార్యక్రమ ఉద్దేశాన్ని ఉపాధ్యాయులు తెలియజేస్తారు. ఈనెల 17న విలీన విద్య, బాలిక విద్యా దినోత్సవం చేపడతారు. బాలిక విద్య ప్రాధాన్యతను తెలియజేస్తారు. నేటి సమాజంలో బాలుర కంటే బాలికలు చదువుకునే శాతం ఎక్కువగా ఉంది. ఫలితాల్లో కూడా బాలికల శాతమే అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో ప్రతి బాలిక చదువుకోవాలని సూచిస్తారు. విద్యార్థులతో సమానంగా బాలికలు పోటీ పడుతూ ముందు వరుసలో నిలుస్తున్న విషయాన్ని తెలియజేస్తారు. 18 తరగతి గదుల డిజిటలైజేషన్ పై అవగాహన కల్పిస్తారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని కూడా జూన్ జూలై మాసంలో నిర్వహించనున్నందున మొక్కలు నాటటము, పెంపకం ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తారు. ఎక్కువగా అటవీ శాతము ఉన్నప్పుడే వర్షపాతం కూడా ఎక్కువగా నమోదవుతుంది. తద్వారా తాగు, సాగునీటి సమస్య ఏర్పడదు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తారు. ఈనెల 19న బడిబాట ముగింపు కార్యక్రమం జరుగుతుంది. ముగింపు సందర్భంగా విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహిస్తారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచిస్తారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు పాఠశాలల్లో నిర్వహిస్తున్న క్రీడలు తదితర అంశాలను తెలియజేస్తారు. రోజుకో కార్యక్రమాన్ని బడిబాటలో నిర్వహించేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఉపాధ్యాయులు కార్యక్రమ విజయవంతం పై ఫోకస్ పెట్టారు.

# ముగిసిన వేసవి ఉచిత కబడ్డీ శిక్షణ శిబిరం

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 5:*

జిల్లా యువజన మరియు క్రీడా శాఖ నల్లగొండ వారి ఆధ్వర్యంలో గత నెల ఒకటవ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియా లో ప్రారంభమైన వేసవి ఉచిత కబడ్డీ శిక్షణ శిబిరం గురువారం తో ముగిసిందని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి తెలిపారు. వేసవి ఉచిత కబడ్డీ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా గురువారం సాయంత్రం హాలియా హై స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులను శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత కబడ్డీ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి అవకాశాలను గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగ పరుచుకొని జీవితంలో ఉన్నతులుగా ఎదగాలని వారు సూచించారు ఆటల వలన శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ అలవడుతాయని అన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఇంత చక్కటి కబడ్డీ శిక్షణ శిబిరాన్ని



ఏర్పాటు చేసిన కబడ్డీ కోచ్ శనిగల ఎల్లయ్య ను అభినందించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న 30 మంది విద్యార్థినీ విద్యార్థులకు హాలియా కు చెందిన నల్లగొండ చంద్రయ్య మంగమ్మ మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు కబడ్డీ కిట్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పి ఈ డి వెంకట్రాంరెడ్డి, షేక్ జలీల్, వాడాల వెంకటయ్య, నరందాసు అంజయ్య, షేక్ షరీఫ్ , జానపాటి శ్రీను, నల్లగొండ శ్రీను, పీఈటిలు సురేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ షహీద్ , ఆవుల చంద్రశేఖర్ యాదవ్ ,లుకేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు పదివేల ఆర్థిక సాయం అందచేత

### సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి, 05 జూన్, ప్రభాతవార్త:** అనాధ పిల్లలకు అండగా నిలిచి పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్న సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వయి వెంకట్ రెడ్డి,వివరాలకు వెళితే నల్లగొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలం పెద్దగుమ్మడం గ్రామానికి చెందిన మస్క వెంకటయ్య మంజుల లు ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మరణించడం జరిగింది, వారికి ఇద్దరు పిల్లలు కలరు.నాలుగు సంవత్సరాల కుమార్తె, నెల రోజుల కొడుకు గలడు, ఆరు నెలల కింద ఆర్థిక సమస్యల కారణంగా తండ్రి చనిపోయాడు, పురిటిలో కుమారుడికి జన్మనిచ్చి తల్లి కూడా గత కొద్ది రోజుల క్రితం మరణించగా వారి యొక్క కుటుంబం అనాధ దీన పరిస్థితిలు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి, స్థానిక నాయకులు ఇట్టి విషయాన్ని డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి గారికి తెలపడంతో ఆయన వెంటనే స్పందించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద బిడ్డలు చిన్న వయసులో తల్లితండ్రులను కోల్పోవడం చాల బాధాకరం అని అన్నారు. భవిష్యత్తులో విద్యాపరమైన సహాయ సహాకారాలు అందిస్తామని అన్నారు. మండలంలో ఉన్న ప్రజలు, యువకులు ఈ అనాధ బిడ్డలకు ఆర్థిక సహాయం చేసి, మేమున్నామని భరోసా కల్పించి ఆదుకోవాలని ఆయన కోరారు.!!ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొద్దుపల్లి గురువయ్య, రమణపల్లి యాదగిరి, బొమ్మ వెంకటేష్, గడ్డం వెంకన్న, ఉప్పు నూతల గురవయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, కేతవత్ రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దున్న ముత్యాలు, బోల్లిగొర్ల కోటేష్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*మునుగోడు జూన్ 05 ప్రభాత వార్త*

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విధిగా అందరూ మొక్కలు నాటాలని మునుగోడు మండల వైద్య అధికారి డాక్టర్ నర్మదా అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ రోజురోజుకు మనం వాడే ప్లాస్టిక్ వ్యర్థ రసాయనాలతో గాలి నీరు నేల కలుషితమై పర్యావరణం క్షీ ణించి పోతుందన్నారు.వాటిని మనందరం సమిష్టి కృషితో రక్షి ంచుకోవాల్సిన అవసరం ఉందని ఎందుకు చెట్లు నాటడమే పరిష్కార మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో



బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులు పెరమండ్ల రాము, నారగోని యాదయ్య, ఏఎన్ఎంలు ధనమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

*కోదాడ, జూన్ 4, ప్రభాతవార్త:*

రామాపురం క్రాస్ రోడ్ వద్ద ఆర్టీవో చెక్పోస్ట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంకోదాడకు చెందిన నా రోజు దామోదర చారి రామాపురం క్రాస్ రోడ్ నందు ఓ కంపెనీలో సైట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా పని చేస్తున్నాడు. సాయంత్రం తన విధులు ముగించుకొని కోదాడకు వస్తుండగా ఆర్టీవో చెక్పోస్ట్ వద్దకు వచ్చేసరికి విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అతివేగంగా, ఆ జాగ్రత్తగా నడిపి మోటార్ సైకిల్ కు వేనకాల నుండి టక్కరి ఇవ్వగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అదే కారు అదుపుతప్పి రోడ్డు పక్కన గల మరో క్రెటా కారుకు టక్కర్ ఇవ్వగా క్రెటా కారు రోడ్డు పక్కన గుంతలో పడినట్లు ఆయన తెలిపారు. మృతుడి భార్య నా రోజు రాధా ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ షేక్ నిజా ముద్దీన్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 5*

పట్టణంలో పునర్ నిర్మించిన (మాల) వారి ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు దూదిమెట్ల సత్తయ్య యాదవ్. చల్లని తల్లి దయతో గ్రామ ప్రజలంత సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. అతన్ని ఘనంగా సన్మానించారు. చింతపల్లి బయ్యన్న,బాజ మురళి,వీసం జయరాజు, పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుని మృతి

*ఆలేరు జూన్ 5 ప్రభాతవార్త*

ఆలేరు మండలం కొలనుపాకకు చెందిన బింగి దామోదర్(28) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. అవివాహితుడైన దామోదర్ బుధవారం సాయంత్రం ఆలేరు నుంచి కొలనుపాకకు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో కొలనుపాక పెద్దవాగు కాజ్వేపైకి చేరాడు. అదే సమయంలో కొలనుపాకనుంచి ఆలేరు వైపు వెళ్తున్నకారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. తీవ్ర గాయాలైన దామోదర్ ను వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం వేకువ జామున మృతి చెందాడు. మృతుని తల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆలేరు పోలీస్ ఎస్ హెచ్ ఓ కొండల్ రావు చెప్పారు.

## అమ్మవారి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 5*

నార్కెట్ పల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాల వారి ముత్యాలమ్మ తల్లి నూతన, విగ్రహ ప్రతిష్ట మరియు అమ్మవారి కళ్యాణం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలకు అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కమిటి సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికునికి గాయాలు

*కట్టంగూర్,జూన్ 5, ప్రభాతవార్త*



మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన గీత కార్మికుడు చనగాని శంకరయ్య గౌడ్ ఎప్పటిలాగే సాయంత్రం పూట తాడిచెట్టు ఎక్కు తుండగా పైనుండి జారి పడిండు. దీంతో గొడుగులు హుటాహుటిన నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కల్లుగీత వృత్తిదారులను ఆదుకొని వారికి ఎక్స్రేషియాలు వారికి త క్షణ సహాయ నిధులను కూడా మంజూరు చేయాలని, తాటీ చెట్లు ఎక్కి వారందరికీ సేఫ్టీ మోకులు అందించాల్సిందిగా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేస్తుందన్నారు. వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుని, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి విజ్ఞప్తి చేశారు.

## ప్రమాదవశాత్తు దొండ పందిరి దగ్ధం

*పెద్దవూర జూన్ 5 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో కోట అంజయ్య అనే రైతు దొండ పందిరి ప్రమాదవశాత్తు అగ్ని మంటలు చెలరేగి దగ్ధమైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. చుట్టుపక్కల ఉన్న రైతుల సమాచారంతో తెలుసుకొని పక్క రైతుల సాయంతో మంటలు ఆర్పడం జరిగింది. సుమారు రెండు లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

## కరెంటు నిలిపివేత

*ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 5*

06.06.2025 శుక్రవారం రోజున నకిరేకల్ పట్టణకేంద్ర సబ్స్టేషన్లో లో ఏబిస్విచ్ మరమ్మతుల కొరకు ఉ.6.30 గం:ల నుండి ఉ.8.30గం:ల వరకు నకిరేకల్ పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయుచున్నాము కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని మనవి.నకిరేకల్ ఏఈ ధర్మతేజ ఇందుమూలంగా తెలియజేశారు.

## తాటి చెట్టుపై నుంచి పడి వ్యక్తికి గాయాలు

*నేరేడుచర్ల జూన్ 5 ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారి పడిన వ్యక్తికి గాయలైన సంఘటన గురువారు నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జరిగింది కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పాత నేరేడుచర్లకు చెందిన బొమ్మగాని వెంకన్న(65) కల్లు గీయడం కోసం తెల్లవారుజామున తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారి కిందపడి గాయాలు కాగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఎటువంటి ప్రాణాపాయం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

*నడిగూడెం, జూన్ 5, ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని సిరిపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఆత్కూరి శ్రీను(40) ట్రాక్టర్ తో వ్యవసాయ భూములకు చెరువు మట్టి తోలుతున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైనుంచి కింద పడటంతో మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని స్టేషన్ ఇంచార్జ్ మల్సూర్ సందర్శించి విచారణ చేశారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్సూర్ తెలిపారు.

## నర్సిరెడ్డికి నివాళులు అర్పించిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 5*

ఇటీవలి మృతి చెందిన నార్కట్‌పల్లి మండలంలోని నెమ్మాని గ్రామ తాజా మాజీ సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి మృతి పట్ల నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సంతాపం వ్యక్తం చేశారు.గురువారం ఆయన దశదినకర్మలో పాల్గొని శ్రద్దాంజలి ఘటించి కుటుటంబ సభ్యులను పరామర్శించారు.ఆయనతోపాటు చెరువుగట్టు మాజీ ఎంపిటిసి మేకల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# భూ భారతి రెవిన్యూ సదస్సును పరిశీలించిన ఆర్డీవో

**అనంతగిరి జూన్ 05 ప్రభాత వార్త:**
భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రెవెన్యూ సిబ్బంది అవసరమైన చోట క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు. గురువారం మండలంలోని యసంతాపురం గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై ఏప్రిల్ మాసంలో కోదాడలోనీ అన్ని మండలాల్లో




అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 3వ తేదీ 16వ తేది వరకు మండలంలో జరుగుతాయని అన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తదుపరి సమస్యల పరిష్కారానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సుకు వచ్చిన ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను ఆర్డీవో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హిమబిందు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, ఆర్ ఐ వెంకటనగేష్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఏఎస్ఓ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**కోదాడ, జూన్ 5, ప్రభాతవార్త:**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. గురువారం పట్టణంలోని 14 వ వార్డు శ్రీరామ నగర్ లో ఉమెన్ ఫర్ ట్రీ వనమహోత్సవంలో మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలన్నారు. అనంతరం వార్డులో డ్రైనేజీల వద్ద దోమల మందును పిచికారి చేయించి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సాయి లక్షి ్మ, ఏ ఈ అంజలి, ఎస్సై సురేష్, ఈఈ భవాని, వెంకన్న, బొలిశెట్టి కృష్ణయ్య, నాగమల్లేశ్వరి, మమత వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



## కంప చెట్లు తొలగించాలి

**నడిగూడెం, జూన్ 5, ప్రభాతవార్త:**
మండలంలోని రామాపురం గ్రామ ఊర చెరువు కట్ట ముళ్ళ చెట్లతో నిండిపోయింది. చెరువు కట్టకు రెండు వైపులా గుబురుగా కంపచెట్లు పెరగడంతో పాదాచార్యులు సైతం నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రామాపురం నుండి నడిగూడెం, బరాకత్ గూడెం, మునగాల తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెరువుకట్టపై అడుగడుగునా బురద గుంటలు ఉన్నాయి. ఒకవైపు బురద గుంటలు మరోవైపు కంపచెట్లు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుంది. ప్రమాదాలు చోటు చేసుకోక ముందే అధికారులు స్పందించి వెంటనే కంపచట్టను తొలగించాలని బురద గుంటలను పూడ్చివేయాలని సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నరసింహారావు కోరారు.

## ి అండర్పాస్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి

**మునగాల జూన్ 5 ప్రభాతవార్త**
నేషనల్ హైవే 65 వ జాతీయ రహదారిపై ఉన్న గ్రామాలలో అండర్ పాస్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అండర్ పాస్ బ్రిడ్జిలు లేకపోవడం వలన ఎంతోమంది అభాగ్యుల జీవితాలు గాల్లో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కట్ట కొమ్ముగూడెం నల్ల బండ గూడెం క్రాస్ రోడ్డు ఆకుపాముల, ముకుందాపురం ,మునగాల, తాడువాయి, మాధవరం తదితర గ్రామాలలో అండర్పాస్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జిఎంఆర్ కంపెనీ టోల్ ఫీజులు వసూలు చేసినంత శ్రద్ధ రహదారిపై ప్రమాదాలు జరుగుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అవేదన వ్యక్తం చేశారు . జాతీయ రహదారితో సంబంధం లేకుండా సర్వీస్ రోడ్ల నిర్మించి రోడ్డు ప్రమాదాలను

## భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలి



**మునగాల జూన్ 5 ప్రభాతవార్త**
భూ భారతి ని సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ కోరారు. మండల పరిధిలోని ఆకుపాములలో రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం గతంలో ధరణి నేడు భూ భారత ని తెలిపారు. మండలంలోని రైతులు భూ సమస్యలు ఉన్నట్లయితే భూభారతిలో దరఖాస్తు చేసుకొని పరిష్కరించు కోవాలన్నారు. ప్రతి రైతు భూ సమస్యలపై నేరుగా తమ సంప్రదించాలన్నారు. అనంతరం పలు రైతులు దరఖాస్తుల అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఆర్ఐ రామారావు రెవిన్యూసిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



**మునగాల జూన్ 5 ప్రభాతవార్త**
పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షి ంచాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నారాయణ గూడెం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రైమరీ స్కూల్ నందు మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షి ంచు కోవాలంటే మొక్కలు ఆధారం అన్నారు. కాలుష్య నివారణకు మొక్కలు కీలకపాత్ర వహిస్తాయన్నారు. ప్రజలకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని పొడి చెత్త, తడి చెత్త వేరువేరుగా వేస్తూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ నియంత్రించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ డి నరేష్ ఏపీవో శైలజ ఎస్ బి ఎం కోఆర్డినేటర్ హరి పంచాయతీ సెక్రెటరీ రజిత ఫీల్డ్ అసిస్టెంట్ వీరయ్య పాల్గొన్నారు.

## కంఠ మహేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి



**మునగాల జూన్ 5 ప్రభాతవార్త**
కంఠ మహేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. తాడువాయిలో గౌడ ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వర స్వామి గుడి నిర్మాణం తలపెట్టడం అభినందనీయమన్నారు. ఆలయ శంకుస్థాపనలో మాట్లాడుతూ గ్రామంలో గౌడుల ఆరాధ్యదైయమైన కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణాని తొందరగా పూర్తి చేయాలన్నారు. శివుడి కంఠం నుంచి ఉద్భవించిన వారే కంఠమహేశ్వరుడని అన్ని వర్గాల ప్రజలు కూడా ఈ గుడి దేవుడిని ఆరాధించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో దేశ గాని .యాదగిరి కా రింగుల .వీరయ్య కొల్లి బుచ్చి. పాపయ్య మాజీ జెడ్పిటిసి కోలా. ఉపేందర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ,కారింగుల లింగయ్య ,లక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ పై దృష్టి సారించాలి



**నడిగూడెం, జూన్ 5, ప్రభాతవార్త:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన నడిగూడెంలో చెరువు కట్టపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి సింగ్ మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షణపై దృష్టి సారించాలన్నారు. మొక్కలు నాటి అటవీ శాతాన్ని పెంచినప్పుడే ఎక్కువ వర్షాపాతం నమోదు అవుతుందన్నారు. త్వరలో జరగబోయే వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. నిర్ణయించిన స్థలాలలో మొక్కలను నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమారాణి ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరంగాపురంలో రెవెన్యూ సదస్సు



**నడిగూడెం, జూన్ 5, ప్రభాతవార్త:**
మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో గురువారము భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను రైతులు అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సరిత మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి సదస్సు లు ఉపయోగించుకోవాలన్నారు. గ్రామాల్లో సదస్సులు నిర్వహించే సమయంలో కొందరు రైతులు అందుబాటులో లేక భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు ఇవ్వలేకపోయినందున ఇతర గ్రామాలలో సదస్సులు జరిగేటప్పుడు అయినా దరఖాస్తుల స్వీకరించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు తాసిల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. దూర ప్రాంతాల్లో ఉంటున్న రైతులు సకాలంలో గ్రామాలకు చేరుకోలేక దరఖాస్తులు ఇవ్వలేకపోతున్న నేపద్యంలో ఇతర గ్రామాల్లో జరిగేటప్పుడు దరఖాస్తులు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్నందున తీసుకోవడము సాధ్యపడదని అధికారులు అన్నారు. ఈ సదస్సులో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి బడిబాట

**నడిగూడెం, జూన్ 5, ప్రభాతవార్త:**
నేటి నుంచి గ్రామాలలో బడిబాట నిర్వహించేందుకు ఉపాధ్యాయులు సిద్ధమవుతున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట నేటి నుంచి ఈనెల 19 వరకు నిర్వహించేలా ప్రభుత్వము షెడ్యూల్ ప్రకటించింది. రోజుకో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు బడిబాట కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఈ నెల 12న వేసవి సెలవుల అనంతరం పాఠశాలలను పున ప్రారంభించనున్నారు. ప్రతి సంవత్సరం బడిబాట ద్వారా విద్యార్థులను చైతన్యపరిచి పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఇప్పటికే వేసవి సెలవుల్లో కూడా ప్రతి శుక్రవారం బడిబాట నిర్వహించారు. ర్యాలీలు చేపట్టి విద్యార్థులను చైతన్యపరిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బడిబాట నిర్వహణకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సిద్ధమవుతున్నారు.

## భారీ బహిరంగ సభ పెద్ద ఎత్తున తరలి రావాలి

*బీబీనగర్ జూన్ 5 (ప్రభాతవార్త):*

ఆలేరు మండలం తిరుమలపురం లో నేడు జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంతో పాటు, భువనగిరి నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతన ఇస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు. భునాదిగాని కాలువ పిల్లాయి పల్లి కాలువ ధర్మారెడ్డి కాలువలకు 500 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఇంటిగ్రేటెడ్ స్కూలుకు 200 కోట్లు మంజూరు చేశారని తెలిపారు దీంతో పాటు వేల కోట్ల రూపాయలతో మూసి ప్రక్షాళన చేయనున్నట్లు తెలిపారు.



ముఖ్యమంత్రి పాల్గొనే భారీ బహిరంగ సభకు భువనగిరి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అన్ని శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, నాయకులు బద్దం వాసుదేవరెడ్డి, సోమ శివ కుమార్, అరిగె శ్రీధర్ ముదిరాజ్, తూపల్లి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిగా రచ్చ యాదగిరి

*రామన్నపేట, జూన్ 5 (ప్రభాతవార్త*



సిపిఐ పార్టీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిగా రచ్చ యాదగిరి ఎన్నిక కాగా సహాయ కార్యదర్శిగా ఏ నూతల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ తెలిపారు. సిపిఐ పార్టీ రామన్నపేట పార్టీ కార్యాలయంలో 18వ మహాసభ ఊట్కూరిభగవంత గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సీపీఐ పార్టీ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కార్మిక కర్షక అండగా పేదలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అందుకే గ్రామ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో శివరాత్రి సమ్మయ్య ,సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, వీరమల్ల ముత్తయ్య ,గంగాపురం వెంకటయ్య, పల్లె మల్లేశం, గంగాపురం మల్లమ్మ, ఊటుకూరు కృష్ణ, సిహెచ్ మల్లేశం, కళ్యాణ్ ,యాదగిరి ,పర్స సుదర్శన్, పట్ల నర్సింలు ,మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు

## రామానాయుడు కి ఎక్స్ లెన్స్ అవార్డు అందజేత

*బీబీనగర్, జూన్ 5 (ప్రభాతవార్త):*

రాక్ ఫుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్, ఒనస్ రోబోటిక్ హాస్పిటల్స్ చైర్మన్ ఎం. రామానాయుడు ఈసీజీ ఫౌండేషన్ నుండి ఎక్స్ లెన్స్ 2025 అవార్డును పొందారు. పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఇండో యూకే గ్రీన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఈసీజీ ఫౌండేషన్ ద్వారా బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ విన్ ఓవెన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా గురువారం అవార్డును అందుకున్నారు. రామానాయుడు విద్యారంగం, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణల పరంపర కొనసాగిస్తు అసాధారణ కృషికి గౌరవం లభించినట్లు అయింది. సమాజాన్ని ప్రేమించే రామానాయుడు దృఢ సంకల్పానికి, దేశ నిర్మాణం పట్ల ఆయన ఉన్న నిబద్ధతకు ఈ అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. విద్యాసంస్థల ద్వారా




భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న గ్లోబల్ పౌరులను తయారు చేసే దిశగా, ఆరోగ్య రంగంలో తమ ఆసుపత్రుల ద్వారా సమాజ సేవను అందిస్తున్న రామానాయుడుకు అవార్డు రావడంతో పలువురు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తెలిపారు.

# ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన అద్భుతం




*భువనగిరి రూరల్ జూన్ 05 (ప్రభాతవార్త)*

:భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన దేశ ప్రజలు గర్వించదగిన రీతిలో ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ ఏలే చంద్రశేఖర్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ఎస్ఆర్ మినీ ఫంక్షన్ హాల్ లో జిల్లా ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ "11 సంవత్సరాల మోడీ పాలన అద్భుతమని శత్రుదేశం కవ్వింపు చర్యలతో దేశ ప్రజలను పొట్టన పెట్టుకుంటే ఆపరేషన్ సింధూర్ తో మహిళా మేజర్లతో తగిన బుద్ధి చెప్పడం దేశంలోని ప్రజలందరినీ ఒక తాటిపై తీసుకొస్తూ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రపంచ స్థాయిలో భారతదేశానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు రావడం గర్వించదగ్గ విషయం అని అన్నారు.భారత సైన్యాన్ని, ఆపరేషన్ సింధూర్ ని' భారత రక్షణ వ్యవస్థను కించపరిచేలా రాహుల్ గాంధీ ప్రవర్తన ఉందని,దేశంలో ప్రతిపక్ష నేతగా ఉంటూ, అంతర్జాతీయ వేదికలపై దేశాన్ని కించపరిచే విధంగా విమర్శలు చేస్తున్నారని,శత్రు దేశాలకు అనుకూలంగా కనిపిస్తున్న ఆయన ప్రవర్తనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు.జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాలు, మండలాలలో కార్యక్రమాలు,జిల్లాస్థాయి ప్రెస్ కాన్ఫరెన్స్,మండల స్థాయి సంకల్ప సభ, రచ్చబండ, సాహిత్య పంపిణీ యోగా శిక్షణ పర్యావరణ పరిరక్షణలాంటి కార్యక్రమాలు వారం రోజులపాటు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పట్నం కపిల్, జిల్లా కో కన్వీనర్ ఉదుత భాస్కర్,గుంట్ల సత్యం ,పల్లా జితేందర్ రెడ్డి,గుర్రం ప్రవీణ్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పోతంశెట్టి రవీందర్, సిఎన్ రెడ్డి,వేముల అశోక్,పడమటి జగన్మోహన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి,చందా మహేందర్ గుప్తా,జూయినపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి,పట్నం శ్రీనివాస్,పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,యాదిరెడ్డి,సుర్వి శ్రీనివాస్,కాదూరి అచ్చయ్య,తరుణ్ రెడ్డి,మధురి,డిఎల్ ఎన్ గౌడ్,మహమ్మద్, రత్నపురం బలరాం,బొర్ర రాకేష్, ఉదయగిరివిజయ్,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలి

*భువనగిరి రూరల్ జూన్ 5 (ప్రభాతవార్త)*

:ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు, సంస్థ కార్యదర్శి వి.మాధవిలత ఆధ్వర్యంలో గురువారం పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోర్టు ఆవరణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు మాట్లాడుతూప్రకృతిని కాపాడి తద్వారా కాలుష్యాన్ని నియంత్రించగలిగితే మనిషి మనగడ సాధ్యమవుతుందని, భావితరాలకు ప్రాణవాయువును అందించగలిగేవారం అవుతామని, ప్రకృతి వనరులను కాపాడి సరియైన పద్ధతిలో ఉపయోగించుకుంటే రేపటి తరానికి మంచి జీవనాన్ని అందజేయగలుగుతామని అన్నారు. ప్లాస్టిక్ వినియోగించడం నిషేధించడంపై ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు.మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా మాట్లాడుతూ నేటి తరానికి ప్రకృతి పర్యావరణంపై అవగాహన కల్పించి గ్లోబల్ వామింగ్ ను తగ్గించేలా చైతన్యం తీసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవసంస్థ కార్యదర్శి వి. మాధవిలత, సీనియర్ సివిల్ జడ్జి యం.ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాంసుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి, జిల్లా అటవీ శాఖ అధికారి కె. రమేష్, భువనగిరి బార్ అసోసియేషన్ కార్యదర్శి బోల్లేపల్లి కుమార్, సి. ఎస్. ఎన్. ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, న్యాయవాదులు చంద్రశేఖర్ రెడ్డి, రాజిరెడ్డి, బొమ్మ వెంకటేశం,సాగర్, రాజేందర్ రెడ్డి, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. జైపాల్, జి. శంకర్ పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*త్రిపురారం. (ప్రభాత వార్త):*



ప్రభుత్వ పాఠశాలల పాటిస్తూ పాటు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించే ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రజా భాగని స్వామ్యంతో ఉద్యమంలా చేపట్టి విజయవంతం చేయాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. గురువారం స్థానికంగా ఆయన బడిబాట కార్యక్రమ షెడ్యూల్ ని విడుదల చేస్తూ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు,యువజన, సామాజిక సేవా కార్యకర్తలతో పాటు మహిళా స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ర్యాలీలు నిర్వహించడంతోపాటు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యా లను వివరిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అవగాహన ర్యాలీలు నిర్వహించి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు, డ్రాప్ అవుట్స్ పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి బడి వీడు పిల్లలందరినీ బడిలో చేరేలా కృషి చేయాలన్నారు. ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించాలన్నారు.


## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం. (ప్రభాతవార్త):*

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ( ఆర్ ఓ ఆర్20 25 )చట్టం అమలులో భాగంగా ఈ నెల 3 నుండి 16 వరకు రెవిన్యూ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. గురువారం రెవిన్యూ సదస్సులలో భాగంగా మండలంలోని బాబాసాయిపేట, బొర్రాయి పాలెం గ్రామాలలో తనతో పాటు నాయబ్ తహసిల్దార్ శ్రీదేవి ల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులలో రైతుల నుండి పలు భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. రైతుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి అ సౌకర్యం కలుగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ మార్గ దర్శకాలమేరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులలో రైతులు సమస్యలుంటే నేరుగా రెవిన్యూ సిబ్బందిని సంప్రదించి తమ సమస్యల కు పరిష్కారం తెలుసుకోవాలన్నారు. ఈ సదస్సులలో (250) దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, జి.సంతోష్, సీనియర్ అసిస్టెంట్ కల్పన, సిబ్బంది కోడి రెక్క సంపత్ లక్ష్మి, రమేష్, రేణుక, అనిత, ముత్యమమ్మ,మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సీఎం సభను విజయవంతం చేయాలి

*బొమ్మలరామారం జూన్ 5 (ప్రభాతవార్త :*



నేడు కపల్లి మండలం తిరుమలపురంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని బోనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ పైలెట్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో 1500 కోట్లతో అభివృద్ధి పనులలో శంకుస్థాపన చేయడం ఆలేరు ప్రజలు చేసుకున్న పుణ్యమని గత ప్రభుత్వాలు గొప్పలు చెప్పారే తప్ప అభివృద్ధి చేయలేదని అభివృద్ధి అంటే అది ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకే సొంతమని ఆయన ప్రోత్సాహంతో నేడు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపనలు చేస్తున్నారని అన్నారు. ఇట్టి సభకు ఆలేరు నియోజకవర్గం ప్రజలు, బొమ్మలరామారం మండలంలోని ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు....

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం..

**-పిల్లలను సర్కారు పాఠశాలల్లోనే చేర్పిద్దాం... -.ప్రభుత్వ పాఠశాలల్లోనే సమగ్ర వికాసం -టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షుడు నారాయణ**





**చింతపల్లి,5జూన్.ప్రభాతవార్త:** సర్కారు పాఠశాలలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సిలివేరు నారాయణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన "బడిబాట ప్రచార జాతర" కార్యక్రమాన్ని గురువారం చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య హాజరై ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం చింతపల్లి, వింజమూరు, కుర్మవల్లి, కుర్మేడు, మదనాపురం, మాల్, తదితర గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సర్కారు పాఠశాలల్లోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన, విశాలమైన క్లాస్‌రూములు, క్రీడా స్థలాలు ఉన్నాయని, తల్లిదండ్రులు వాటివైపు మొగ్గుచూపాలని తద్వారా నాణ్యమైన విద్యను ఉచితంగా పొందవచ్చన్నారు. టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్‌బుక్స్, యూనిఫాం ఉచితంగా అందజేసి మధ్యాహ్నభోజనం, వారానికి 3సార్లు గుడ్లు, రాగిజావ, తదితర పౌష్టికాహారం అందజేస్తూ, పిల్లల సమగ్రవికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయని అన్నారు. ఆలయం, మసీదు, చర్చిల నిర్మాణం కోసం ఒక్కటిగా కదిలే ప్రజలు ఊరి బడికోసం ప్రతి ఇంటికివెళ్లి ఆ ఇంట్లో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని టిఎస్‌యుటిఎఫ్ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. సర్కారు పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్‌మీడియం ఉందని, పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని, పెద్ద చదువులు చదివిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరించడం జరిగిందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు పిల్లల తల్లిదండ్రుల ఆకాంక్షలను వ్యాపారంలా చూస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, గవర్నమెంట్ స్కూల్స్ కూడా ప్రైవేట్ పాఠశాలలమాదిరిగానే మంచి విద్య అందిస్తున్నాయని పలు సర్వేలు చెబుతున్నాయన్నారు. ప్రైవేట్ స్కూల్స్ వల్ల పేరెంట్స్ తమ సంపాదనలో సగానికి పైగా తమ పిల్లల చదువులకోసమే ఖర్చుచేయాల్సి వస్తోందని, అందువల్ల ప్రభుత్వ బడులను ప్రోత్సహించాలి, అవి మూతపడితే సొసైటీకే నష్టమని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి యాదగిరి, కస్తూరిబా ప్రిన్సిపాల్ వాసవి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు శ్రీరాములు, సీనియర్ సభ్యులు ఎర్ర శ్రీరాములు, బద్దెల్లా కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షులు వెంకటేశం, లక్ష్మణ్, కృష్ణ, కొండల్, వరలక్ష్మి, తస్లీమ్, నర్సింహా, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విలువైన సామగ్రి చోరీ..

**-చోరీ ఘటనపై విద్యాశాఖ మౌనం దేనికి సంకేతం - దొంగల పనా... లేక ఇంటిదొంగల పనా....**

**-తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు**




**చింతపల్లి,5జూన్.ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని నెల్వలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చోరీ జరిగి క్రీడా సామగ్రితోపాటు విలువైన వస్తువులు ఎత్తుకెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వేసవి సెలవుల అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాఠశాల వద్దకు వెళ్లగా, తాళాలు పగులగొట్టి విలువైన క్రీడా సామగ్రితోపాటు ఇతర వస్తువులు ఎత్తుకెళ్లిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం విద్యాశాఖ అధికారుల దృష్టికి వెళ్లినా, నేటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, కనీసం నోరు మెదపకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా విద్యార్థులు విద్యాబుధ్ధులతోపాటు శారీరక ధృఢత్వాన్ని పొంపెందెందుకు ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి క్రీడా సామాగ్రిని పాఠశాలకు సమకూర్చింది. ఇంతటి విలువైన క్రీడా సామగ్రితోపాటు ఇతర వస్తువులు చోరీకి గురైందని తెలిసికూడా విద్యాశాఖ అధికారులు చోరీ ఘటనపై విచారణ జరపకపోవడంతో ఇది దొంగల పనా, లేక ఇంటి దొంగల పనా అనే అనుమానాలు గ్రామస్తులనుండి వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి విలువైన క్రీడా సామాగ్రీ ఎప్పుడు ఎలా చోరీకి గురైందో సంఘటనపై విచారణ జరిపితే మరిన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారలు మేలుకొని పాఠశాలలో జరిగిన ఘటనలో వాస్తవాలను వెలికితీసి దోషులు ఎవరైనా సరే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**చింతపల్లి,5జూన్.ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని విటినగర్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించినవారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల తనిఖీ (స్పెషల్ డ్రైవ్)లో 11 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలను అప్పగించినా మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీను

**చింతపల్లి,5జూన్.ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన గొడుగు శ్రీను నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. పార్టీలో తాను చేస్తున్న కృషిని గుర్తించి బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నాగేష్, జిల్లా నాయకులు కుకుడపు రామకృష్ణ, బిజెవైఎం రాష్ట్ర నాయకులు గొడ్డటి మదు, బిజెపి రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.






## పిజెఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



**కొండమల్లేపల్లి,5జూన్.ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నల్లగొండ రోడ్డులో గుమ్మడవల్లి గ్రామపరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన పిజెఆర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను గురువారం మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు వారు సూచించారు. అనంతరం పిజెఆర్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దబావి జనార్ధన్‌రెడ్డి పద్మావతి, అభిలాష్‌రెడ్డి మాధురి, శివనందరెడ్డి స్నేహ దంపతులతోపాటు ప్రముఖ పురోహితులు వైద్యుల కృష్ణమూర్తి, అనంతరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య యాదవ్, పంపాటి శ్రీధర్, చెట్లపల్లి శ్రీనివాస్, మంచికంటి జగన్మోహన్, బండారు రాము, బచ్చనబోయిన శ్రీనివాస్‌యాదవ్, గంధం సురేష్, మంగ్యానాయక్, స్వామి, మున్నా, బొడ్డుపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కంపచెట్లు,చెత్త తొలగింపు



**చండూరు,5జూన్.ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా గురువారం మున్సిపల్ క మేనేజర్ అరుణకుమారి పట్టణ పరిధిలోగల 10 వార్డులలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా అమృత్ మిత్ర, వనమోహోత్సవంలో భాగంగా చెరువుకట్టపై ఉన్న కంపచెట్లను, చెత్తను తొలగించారు. మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బందితో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్స్ భరద్వాజ్, పూర్ణచందర్, శ్రీరాములు, భిక్షం, అరవింద్‌రెడ్డి, బిల్‌కలెక్టర్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లా



**చింతపల్లి,5జూన్.ప్రభాతవార్త:** చింతపల్లి మండల పరిధిలోని తిరుమలపురం గ్రామానికి చెందిన శెట్టిపల్లి బంగారి, లక్ష్మమ్మ కూతురు పింకీ, నగేష్‌ల వివాహ వేడుకలకు గురువారం సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం నాయకకులు ఉజ్జిని యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలకొండ కాంతయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ దేవరకొండ మండల కార్యదర్శి దేపా సుదర్శన్‌రెడ్డి, నాయకులు కిన్నెర భారీములు, కుటుంసభ్యులు చెట్టుపెల్లి రవీందర్, నాగార్జున, పల్లె జ్యోతి, శెట్టిపల్లి లక్ష్మమ్మ, వస్కుల రాములు, మైలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సు

ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 5

పర్యావరణాన్ని, మన పరిసరాలను సంరక్షి ంచుకోవాల్సిన స్ఫూర్తి కలిగి ఉండాలి సీనియర్ సివిల్ జడ్జి కుమారి మంజుల సూర్యావర్ భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మన అందరిదీజూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ షేక్ ఆరిఫ్,నల్లగొండ జిల్లా నక్రేకల్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జనవిజ్ఞాన వేదిక తెలంగాణ జెవివి, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ఫోరం ఈపిఎఫ్మండల పరిషత్ నక్రేకల్, సబ్ కోర్టు, మున్సిఫ్ కోర్టు నక్రేకల్ సంయుక్త ఆధ్వర్యలో తేది. జూన్ 5, గురువారం రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాలెం గ్రామం లో, కోర్టు ఆవరణ నకిరేకల్ లో మొక్కలు నాటి,పర్యావరణ అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కుమారి మంజుల సబర్వార్, జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ షేక్ ఆరిఫ్ పర్యావరణ పరిరక్షణ బాధ్యతను గుర్తుంచుకొని మన జీవన విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత మేరకు తగ్గించడం, వాతావరణ మార్పులు ,సుస్థిర పర్యావరణం , వ్యవసాయం, నీరు, జీవవైవిద్యం గురించి తెలియ జేశారు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. జె వి వి ముద్రించిన పర్యావరణ అవగాహన కరపత్రాల ఆవిష్కరణ, వితరణ చేశారు,జన విజ్ఞాన వేదిక తెలంగాణ జెవివిరాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్,



పర్యావరణ పరిరక్షణ వేదిక ఈ పి ఎఫ్ బాధ్యులు గంగాధరి భద్రయ్య పాల్గొని ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కల్గిస్తూ, మనమంతా స్వచ్ఛంధ పర్యావరణ ప్రతినిధులుగా మారి వాస్తవ పరిస్థితులను ఆకలింపు జేసుకుంటూ పర్యావరణ సమస్యలను తగ్గించడంలో ఉపాయాలను ఆలోచిస్తూ మెరుగైన భవిష్యత్ కోసం పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములమవుదాం అని తెలియజేశారు, న్యాయవాదులు శ్రీ బి ప్రకాష్ రావు, ఎన్ గోవిందరాజులు, వంగూరివెంకన్న, జి ఓంకార్, ఎంపీడీవో, విలేజ్ సెక్రటరీ శ్వేత, పోలీసు బృందం, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

!!! ఆక్స్ ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్

**చిట్యాల రూరల్, జూన్ 05, ప్రభాతవార్త :** ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, పర్యావరణాన్ని పరిరక్షి ంచే పచ్చదనానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని ఆక్స్ ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలపై చిరు వ్యాపారులకు, వినియోగదారులకు ఆపాఠశాల ఉపాధ్యాయులతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలలో వస్తువుల పంపిణీకి ప్లాస్టిక్ కవర్లను వాడకుండా నిషేధించాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోకపోతే





గాలి, నీరు లాంటి సహజ వనరులకు ముప్పు వాటిల్లుతుందన్నారు. విరివిగా మొక్కలు నాటి సంరక్షి స్తేనే ముందు తరాలకు భవిష్యత్తు బాగుంటుందని అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న కాలుష్యానికి విరుగుడు పచ్చదనాన్ని పెంచడమేనని అన్నారు. పర్యా వరణాన్ని కాపాడుకోకపోతే, మన ఆరోగ్యం, జీవనం ప్రమాదంలో పడిపోతాయన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా మొక్కలు నాటాలని, కాలుష్య కారకాలైన వస్తువులను నిషేధించడం లాంటి చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలోని శాంభవి మాత ఆలయ పరిసరాలలో మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, నమ్ముల ఆనంద కుమార్, షమీం ఉన్నిసా బేగం, ఎస్ జ్యోతి, కె మోనిక, జుబీదా, పి రమాదేవి, మాధవి, ఆసియా, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ అలేటి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, జూన్ 05, ప్రభాతవార్త :

పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ అలేటి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ గురువారం ఆయనను హైదరాబాద్ ఎల్ బీనగర్ లోని ఆసుపత్రిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కారించి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ నిండు నూరేళ్ల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వైద్య రంగంలో



మీరు నిరుపేదలకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండకింది నరేష్ రెడ్డి, ఉయ్యాల ప్రసాద్ గౌడ్, ఉయ్యాల మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం మీద హక్కులకంటే బాధ్యతలకే ప్రాధాన్యం ఇవ్వాలి

రాచకొండ రమేష్

**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 5** పర్యావరణం అనేది అందరికీ సంబంధించినది దీనిలో ఉపయోగాలు నష్టాలు అందరి మీద ప్రభావం చూపిస్తాయి కాబట్టి మనం చేసే స్వార్థపూరిత ఆలోచనలతో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నామని యూత్ కాంగ్రెస్ లీడర్ రాచకొండ రమేష్ అన్నారు,ఇది చాలా బాధాకరం. మన దేశం పర్యావరణ సూచీలో 176/180 ఉన్నది. పర్యావరణ పరిరక్షణ మీద ప్రపంచ దేశాలు ఎన్ని సదస్సులు పెట్టిన సంతకాలకే పరిమితం అవుతుంది కానీ పూర్తిస్థాయిలో నిర్బంధ పర్యావరణ చట్టాలు అమలు కావడం లేదు,అభివృద్ధి పేరుతో ప్రకృతి వనరులను విచక్షణ రహితంగా ఉపయోగించి చెట్లను కొట్టివేయడం మైన్స్ పేరుతో ఎక్కువ మొత్తంలో ప్రపంచ దేశాలలో తవ్వకాలు చైనా లాంటి దేశాలు భూమి వేగాన్ని మార్చే జల విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టడం వల్ల ప్రకృతి విపత్తులుభూకంపాలు, వరదలు,ఆమ్ల వర్షాలు, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, కరోనా లాంటి మహమ్మారిసంభవిస్తున్నాయి. పర్యావరణ రక్షణ అనేది పూర్తి స్థాయిలో అమలు అనేది చిన్నపిల్లల నుండే అంటే పాఠశాలలో తప్పనిసరిగా పర్యావరణ విద్యనుఅందించాలి, అందరూ సామాజిక బాధ్యతగా మనిషికి మూడు మొక్కలు పెంచాలి పర్యావరణానికి సంబంధించిన కార్యక్రమాలను ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టి మరియు ప్రోత్సాహకాలను ఎక్కువ మొత్తంలో అందించాలి ప్లాస్టిక్ వినియోగం వీలైనంత తగ్గించుకోవాలి నీరు వినియోగం అవసరమైన అంత వాడుకోవాలి విద్యుత్ను సాంప్రదాయ విద్యుత్ కాకుండా సోలార్ విద్యుత్ కూడా ప్రాధాన్యత ఇవ్వాలి గాంధీ గారు మాట భూమి మన అవసరానికి తగినన్ని వనరులను కలిగి ఉంది, కానీ మన దురాశకు కాదుఅన్నారు. ప్రకృతి వనరులను ప్రస్తుత అవసరాలకు వాడుకొని భవిష్యత్తుకు అందించడం మనందరి సామాజిక బాధ్యత. ప్రకృతిని ప్రేమించి, పర్యావరణాన్ని అది మనకు వెయ్యి రెట్లు తిరిగి ఇస్తుంది సుస్థిరాభివృద్ధి 17 లక్ష్యాలను 2030 వరకు సాధించడానికి అందరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.







## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 5



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోనీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోగల కాలంవారి కుంటకట్టపై మొక్కలు నాటిన నకిరేకల్ మున్సిపల్ చైర్పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అబ్దుల్ రషీద్, తెలంగాణ రాష్ట్ర మహిళాకాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, కందాల పాపిరెడ్డి, రామ సాయిలు,కందాల సత్తిరెడ్డి, పాత్రికేయ మిత్రులు,పట్టణ ప్రముఖులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి పర్యావరణ దినోత్సవంలో పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన గాజుల సుకన్య

ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 5



నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ సంతోష్ నగర్ కాలనీకి చెందిన ఆర్టీసీ ఉద్యోగస్తులు యానాల బ్రహ్మానంద రెడ్డి తల్లి గారైన యానాల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్, అక్కెనపల్లి వీరస్వామి, వార్డ్ కౌన్సిలర్లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి : టీఎస్ యూటీఎఫ్

**చిట్యాల రూరల్, జూన్ 05, ప్రభాతవార్త :** తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్య పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టీఎస్ యూటీఎఫ్ చిట్యాల మండల



అధ్య క్షుడు ఏషమల్ల నాగయ్య పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపు కోసం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని నేరడ, ఉరుమడ్ల, వనిపాకల, వట్టిమర్తి గ్రామాల్లో గురువారం ప్రచార జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఫీజుల భారం తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పూర్వ మండల అధ్యక్షుడు యాదయ్య, ఉపాధ్యక్షులు జానకి, ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ రామలింగయ్య, సీనియర్ సభ్యులు రఘు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేత



**నల్గొండ రూరల్ మండలం /జూన్ 05, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని పెద్ద సూరారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఒంటెపాక మమత, కొమ్మనబోయిన అండాలు, నిమ్మనగోటి అండాలు, చింతపల్లి లావణ్య, ఎర్రమాద నారాయణమ్మ లకు గురువారం ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడెంట్ కాపీలను హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ అనిల్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పెండెం రత్నమాల పాండు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేసి ముగ్గుపోసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని అన్నారు. హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తొలి విడతలో మంజూరైన లబ్ధిదారులు నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గుండె వెంకన్న, పిల్లి యాదగిరి, యువజన విభాగం అధ్యక్షులు రామలింగం, మదర్ డైరీ డైరెక్టర్ జలంధర్ రెడ్డి, ముసుకు బిక్షం, వల్కి జానయ్య, కొమ్మన బోయిన లింగయ్య, నరేందర్, గుండె లింగయ్య, ముసుగు వెంకన్న, వంటెపాక మహేష్, ముస్కు రవి, ముస్కు యాదయ్య పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్



**నల్గొండ టౌన్ జ్రూన్ 05,ప్రభాత వార్త:** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో వెంటనే పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్, పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న నల్లగొండ సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు గురువారం రెండవ రోజుకు చేరుకున్నాయి. అస్తిత్వ ఉద్యమాలు, రాజకీయాలు, ప్రయోజనాలు అనే అంశంపై ఆయన వివరించారు. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష ్యంల వహిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రధాన ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి వెంటనే వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. సాగుకు అవసరమైన పచ్చి రొట్టె జిలుగు, పెసర్లు ఉచితంగా అందజేయాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులు కింద ఉన్న చివరి భూముల వరకు సాగునీరు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పెండింగ్లో ఉన్న రైతుబంధు, 2 లక్షల లోపు అందరికీ రుణమాఫీ చేసి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా మూడు సీజన్లో పెండింగ్లో ఉన్న రైతు భరోసాను ఈ సీజన్ తో కలుపుకొని వెంటనే రైతులకు అందించాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే హామీలు అమలు చేసి ప్రజా ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

# గుంతలమయంగా తాటికోల్ రోడ్డు వాహనదారుల ఇబ్బందులు

### పట్టని అధికారులు





**దేవరకొండ, జూన్ 05, ప్రభాతవార్త :** దేవరకొండ పట్టణం నుండి తాటికోల్ వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ దారిపై వెళ్లేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు కాచారం, వైధోని వంపు, తాటికోల్, మంగలోని బావి నుండి కామేపల్లి, గౌరారం, ఖానాపూర్, నెమలిపూర్ గ్రామాలతో పాటు పలు గ్రామాలను కలుపుకొని డిండికి వెళ్తుంది. తాటికోల్ ఎక్కువ జనాభా గల పెద్ద గ్రామపంచాయతీ కావడంతో ఇదే దారి లో దేవరకొండ మండలం తో పాటు డిండి మండలం వివిధ మేజర్ గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతిరోజు నిత్యం ప్రయాణం సాగిస్తుంటారు. రైతులు పండించిన ధాన్యాన్ని దేవరకొండకు తీసుకు రావడానికి ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ఇదే దారిలో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు కమ్మేయడంతో ఎదురుగా వచ్చిన వాహనం కనిపించక ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. ఈ రహదారిని వేసి 20 ఏళ్లకు పైగా అవుతుంది. ప్రస్తుతం రోడ్డుపై అడుగడుగున గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దేవరకొండ నుండి తాటికోల్ వరకు దాదాపు పది కిలోమీటర్ల మేర గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వాహన దారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. అధికారులకు , ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. నియోజకవర్గంలో పలు గ్రామాలలో రోడ్లకు మరమ్మతులు జరగకపోవడంతో ప్రయాణికులు నరకయాతన పడాల్సి న పరిస్థితి ఏర్పడింది.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**కట్టంగూర్, జూన్ 5, ప్రభాతవార్త**

భూసమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని మండల డిప్యూటీ తహశీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్ పేర్కొన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా గురువారం మండలం లోని పందెనపల్లి, ఇస్మాయిల్పల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. భూ సమస్యలపై రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుని పరిష్కరించుకోవాలన్నారు. వందనపల్లిలో 73, ఇస్మాయిల్పల్లిలో 59 మంది రైతుల నుంచి దరఖాసులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ప్రియదర్శిని, శ్రీనివాస్, రవి, బాలరాజు, భాగ్యలక్ష్మి ్మ, రఘు, సంతోష, స్వామి, అరవింద్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.






# కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవం



**కట్టంగూర్, జూన్ 5, ప్రభాతవార్త** ప్రముఖ స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు పొందిన కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కట్టంగూర్ మండలం అయిటిపాములలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా నిర్వహించిన పర్యావరణ అవగాహన సదస్సులో సంస్థ ప్రతినిధులు ఫీల్డ్ ఫెసిలిటేటర్లు పరశురామ్ మరియు అంజయ్య లు మాట్లాడుతూ మానవాళికి మరియు జీవజాతులకు వాతావరణ కాలుష్యం కలిగిస్తున్న ముప్పును వివరించారు. కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి వాయువులు గాలిలో చేరడం వల్ల కలిగే అనర్థాలను వారు సవివరంగా తెలియజేశారు. రైతులు వ్యవసాయంలో విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడటం వల్ల పర్యా వరణం కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ కాలుష్యాన్ని నివారించడానికి చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా చెట్లను పెంచడం, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించు కోవడం, వాహనాల నుంచి వెలువడే వాయువులను నియంత్రించడం, మరియు రైతులు అధిక గాఢత గల రసాయన మందులు వాడకుండా భూమిని, నీటిని, పర్యావరణాన్ని కలుషితం చేయకుండా ఉండాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో రైతులు వంటిపాక కృష్ణయ్య, బొజ్జ వెంకన్న, యోగేందర్, బిక్షం, హరీష్, మట్టయ్య, లచ్చయ్య, శివ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత



**దేవరకొండ, జూన్ 05, ప్రభాతవార్త :** మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత, మొక్కలే మానవాళికి జీవనాధారం అని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కే.అనిత అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణం లో ఉన్న సబ్ జైల్ ఆవరణలో ఖైదీల అందరితో పాల్గొని ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లా డుతూ ప్రస్తుతం కాలుష్యం వల్ల పర్యావరణం ఎంతో దెబ్బ తింటుందని, దీంతో అనారోగ్యం పాలు కావాల్సి వస్తుందని చెప్పారు. మొక్కలు నాటి వాటిని సంరక్షి స్తే మంచి గాలి, వాతావరణం ఉండడంతో భావితరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించిన వారమవుతామని వివరించారు. పకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, చెట్లను నరకడం నేరంగా పరిగణించాలని ఈ సందర్భంగా జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కెవిఎస్ హరీష్, న్యాయవాదులు ఉమామహేశ్వర్, రమా శంకర్, వనం జగదీశ్వర్, జున్ను ఇద్దయ్య, కోర్టు సిబ్బంది వాణి, సబ్ జైలర్ అధికారి తదితరులు ఉన్నారు,

# సిఎం బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

**తుర్కపల్లి, జూన్ 5 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సీఎం బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం ఆయన సీఎం సభ ఏర్పాటు పనులను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన ఆలేరు



నియోజకవర్గానికి సంబంధించి 1500 కోట్ల విలువైన పనులకు సీఎం రేవంత్ రెడ్డి తిరుమలాపురం గ్రామంలో శంకుస్థాపన చేస్తున్నట్టు తెలిపారు. సభ స్థలం పక్కనే శిలాఫలకాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇట్టి బహిరంగ సభ ఏర్పాటుకు గురువారం సిపి సుధీర్ బాబు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జెసిలు వీరారెడ్డి, భాస్కర్ రావు, ఆర్ అండ్ బి ఈ బాల ప్రసాద్, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాస్ పనులను పూర్తిస్థాయిలో పరిశీలన చేసినట్టు తెలిపారు. తిరుమలాపురం శివారులోని 30 ఎకరాల విస్తీర్ణంలో వేదిక వేసి పనులు ముమ్మరంగా చేసి పూర్తి చేసినట్టు తెలిపారు.



హెలిపాడ్ కోసం 10 గుంటల స్థలాన్ని కేటాయించి కాంక్రీట్ తో సర్కిల్ ను ఏర్పాటు చేశారు. వర్షాకాలం కావడంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా నాలుగు రైన్ ప్రూఫ్ టెంట్లు వేశారు. మధ్యలో సబికులు వీక్షి ంచేలా రెండు పెద్దవి, రెండు చిన్నవి ఎల్ఈడి తెరలను ఏర్పాటు చేశారు. రెండు పార్కింగ్లో



వీరారెడ్డిపల్లి, రెండు పార్కింగ్లు తిరుమలపూర్ వైపు చేశారు. స్టేజి పైన 100 మంది వీఐపీలకు కుర్చీలను ఏర్పాటు చేశారు. లబ్దిదారులకు 20 వేల కుర్చీలను ఏర్పాటు చేశారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్షి ్మ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లబ్దిదారులను 20,000 మందిని ఆ సభకు తరలిస్తున్నట్లు తెలిపారు. 30 వేల మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరవుతున్నారని తెలిపారు. 15 మంది లబ్ధిదారులకు సాంప్రదాయ దుస్తులతో వారికి ముఖ్యమంత్రి స్టేజి పైన ప్రొసీడింగులను అందజేస్తారు. పోలీసులు ప్రతిష్ట బంధ బస్సు ఏర్పాటు చేస్తున్నారు. ఐదుగురు డిఎస్పీలు, 12



మంది అదనపు డిఎస్పీలు, 20 మంది ఏసీపీలు, 50 మంది సీఐలు, 150 మంది ఎస్ఐలు, సివిల్, ట్రాఫిక్ తో కలిపి మొత్తం 1500 మంది పోలీసులు కట్టుదిట్టమైన రక్షణ కల్పించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు గంటల ఐదు నిమిషాలకు హెలికాప్టర్లో సభా స్థలానికి చేరుకుంటారని తెలిపారు. మూడు గంటల ఏడు నిమిషాలకు సీఎంకు పూర్ణకుంభంతో స్వాగం పలుకుతారు. 3 : 20 వరకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని అన్నారు. 3: 30 నిమిషాలకు ప్రభుత్వ విప్ బీర్ల స్వాగత ఉపన్యాసం చేస్తారు. 3 45 నిమిషాలకు మంత్రుల ప్రసంగం. 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు.

## అత్యధిక పాఠశాల లు పరిశీలించిన ఎంఈఓ

**మునగాల జూన్ 5 ప్రభాతవార్త**



అత్యధిక పాఠశాల లు పరిశీలించిన ఎంఈఓ గా పిడతల వెంకటేశ్వర్లు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఇటీవల నిర్వహించిన హైదరాబాదు లో శిక్షణా తరగతులు ముగింపు సమావేశంలో ఆయన సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాల నిర్వహణలో మానిటరింగ్ టీం విజిటింగ్ విధానం లో 147 సార్లు పాఠశాలను పరిశీలించ గా ఎంఈఓ ఎంపిక చేసి రాష్ట్ర విద్యాశాఖ అధికారులు సన్మానం చేసినట్లు తెలిపారు. మునగాల ఎంఈఓ పిడతల .వెంకటేశ్వర్లు సన్మానం పట్ల మండల ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పత్రాలు పంపిణి



**చండూరు రూరల్,5జూన్.ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలోని లబ్దిదారులు మంజూరి పత్రాలను అందుకున్నారు. అనంతరం మహిళలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. రాజు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, కాసాల పాండురంగారెడ్డి, భూతరాజు యాదయ్య, తీగల చంద్రశేఖర్, వందనపు నరేందర్, ముచ్చపోతుల గణేష్, ఎలవర్తి సిధ్దు, ఎలవర్తి శివ, ఎలవర్తి నగేష్, మహిళలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి, జూన్ 5 ప్రభాతవార్త**

మండలంలోని తిరుమలపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు అన్నారు . గురువారం తిరుమలాపూర్‌లో ముఖ్యమంత్రి బహిరంగ సభాసలిని పరిశీలించి సభ ఏర్పాట్లను పూర్తిగా చేసినట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న ముఖ్యమంత్రికి 60 నుంచి 70 వేల మంది తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఒకవైపు అభివృద్ధి, ఒకవైపు సంక్షేమము ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి వస్తున్నారన్నారు. గత 15 సంవత్సరాల్లో ఆలేరు పూర్తిగా వెనుకబడిపోయిందని, 15 మండలాల కోసం 30 ఏళ్ల కల నెరవేరడానికి గంధ మల్ల రిజర్వాయర్ ను 1.41 టీఎంసీలతో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. 1000 ఎకరాల భూమిలో 1.41 టీఎంసీలతో 700 కోట్ల రూపాయలతో ప్రాజెక్టు నిర్మాణము, 153 కోట్ల తో మెడికల్ కాలేజీ ,200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, 46 కోట్లతో వేద పాఠశాల, 30 కోట్లతో గోదాములు, కొలనుపాక, కాల్వ పల్లి బ్రిడ్జిలకు 15 కోట్లు, మోటకొండూరు ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషనులకు 15 కోట్లు, 18 కోట్లతో వనపర్తి రోడ్డు, 18 కోట్లతో యావాపూర్ రోడ్డు, నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. తప్పుడు ప్రచారానికి బీఆర్ఎస్ నాయకులు పరిమితమైనారని అన్నారు. కెసిఆర్ మిగులు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే, రేవంత్ రెడ్డి అప్పుల రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన్నారన్నారు. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. నియంత పోకడలకు పోయిన కేసీఆర్ ప్రజలే గుణపాఠం చెప్పారని, అప్పటి ముఖ్యమంత్రి పగటి కలలు కన్నారని అన్నారు. మూడున్నర ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అమలు చేస్తామని అవి అమలు పూర్తిచేసి మరొకసారి ముఖ్యమంత్రిగా గెలిపిస్తామన్నారు. నీరు, విద్యా, వైద్యం, రోడ్లు గత ప్రభుత్వం లో చేయని కేజీ టు పీజీ విద్యను జనం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,రాష్ట్ర అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారాణి, ధనావత్ శంకర్ నాయక్ ,చాడ భాస్కర్ రెడ్డి, ప్రమోద్ కుమార్ ,కానుగంటి శ్రీనివాస్ యాదవ్, , ధనావత్ భాస్కర్ నాయక్, బాల్రాజ్ గౌడ్, భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్, గంధం అశోక్, బొత్త రాములు, దొంకెన్ వెంకటేష్, రామగోని వెంకటేష్ గౌడ్, దేవరుప్పల ఐలయ్య, నాయకులు, పాల్గొన్నారు

# కారు పార్టీకి దిక్కెవరు ..

**- నియోజకవర్గ ఇంఛార్జ్ నియామకం ఎప్పుడో**

**- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ సిద్ధమయ్యేనా**

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 5 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఉద్యమ పార్టీ అయిన నాటి టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్‌గా మార్పు చెందిన కారు పార్టీకి నియోజకవర్గంలో పూర్తి స్థాయి ఇంఛార్జ్ నేటికి నియమించక పోవడంతో ఆ పార్టీ క్యాడర్‌లో అసంతృప్తి పెద్ద ఎత్తున పెల్లుబికుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్న సమయంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఆ పార్టీకి సరైన క్యాడర్ లేకపోవడంతో ఇక్కడ ప్రస్తుత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 2019 ఎన్నికల్లో సునాయాసంగా గెలుపొందడం జరిగింది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినా ఆ పార్టీ అధికారంలోకి రాకపోవడంతోపాటు కాంగ్రెస్‌అగ్ర నాయకత్వం సూచనల మేరకు తిరిగి నాటి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపిగా పోటీ చేసి గెలుపొందటంతో ఖాళీ అయిన ఎమ్మెల్యే స్థానానికి మొదట 2019 ఎన్నికలలో ఓటమి చెందిన శానంపూడి సైదిరెడ్డి ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికలో ఉత్తమ్ సతీమణి పద్మావతిరెడ్డిపై ఈసారి భారీ విజయం సాధించడం జరిగింది. ఆ తర్వాత నియోజకవర్గంలో ఎమ్మెల్యే అయిన శానంపూడి సైదిరెడ్డి నాయకత్వంలో అనేక అబివృద్ధి కార్యక్రమాలు చేయడంతోపాటు స్థానికంగా నాయకులకు అందుబాటులో ఉండటంతో బిఆర్ఎస్ పార్టీ దిన దినం అభివృద్ధి చెంది బలం పుంజుకోవడంతోపాటు అనేక పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం వల్ల నియోజకవర్గంలో తిరుగులేని పార్టీగా, బలమైన కాంగ్రెస్‌కు పోటీగా గులాబి కారు పార్టీ ఎదిగింది. ఉప ఎన్నిక తర్వాత నియోజకవర్గంలో అన్ని గ్రామా లలో బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ రాను రాను సైదిరెడ్డి నాయకత్వంలో అభివృద్ధి చెంది 2024 అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి గెలిచేందుకు సిద్ధమైంది. ఈ అసెంబ్లీ ఎన్నికలలో హుజూర్‌నగర్‌లో ఆ పార్టీ ఓటమి చెంది పార్టీ తరపున పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఎన్నికల అనంతరం బిజెపి పార్టీలో చేరగా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలహీనమై ఆ పార్టీకి చెందిన కొంతమంది నేతలు, ఎన్నికైన ప్రజాప్రతి నిధులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీ మారడంతో నియోజకవర్గంలో ఆ పార్టీకి దశ దిశ చేసి నడిపించే నాయకత్వం పూర్తి స్థాయిలో నియోజకవర్గ ఇంఛార్జ్‌ను నియమించకుండా విద్యావేత్త, ఉద్యమ నేపథ్యం ఉన్న ఒంటెద్దు నర్సింహారెడ్డి పార్టీ సమన్వయకర్తగా తాత్కాలికంగా నియమించి క్యాడర్‌ను కాపాడుకునే ప్రయత్నం చేసింది. ఎన్నికలు ముగిసి 18 నెలలు గడిచినా ఇక్కడ ఇప్పటి వరకు స్థానికంగా ఉండి అధికారపార్టీ ఎన్నికల హామీలు అమలు ప్రశ్నించడంతోపాటు ప్రజా వ్యతిరేక విధానాలపై గులాబి కారు పార్టీని నడిపించే నాయకుడు కరువవ్వడంతో క్యాడర్ ఉన్న ఈ పార్టీలో పలువురు మండల స్థాయి నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు కొంతమంది లోలోన అసంతృప్తితో ఉన్నారు. ముఖ్యంగా పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అడపా దడపా నియోజకవర్గంలో పార్టీ కార్య క్రమాలలో పాల్గొనివెళ్లడంతప్ప నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో ఉండి అధికార పార్టీ, మంత్రి ఉత్తమ్‌పై పోరాడే పరిస్థితి లేకపోవడంతో నాయకులు లోలోపల అసంతృప్తితో ఉన్నారు. బిఆర్ఎస్‌లో నాడు పార్టీకి బలం లేని సమయంలో ఉద్యమకారులుగా పనిచేసిన మలి దశ పోరాట నాయకులకు పార్టీలో ప్రాధాన్యత లేకుండా పోవడంతోపాటు అధికారంలో ఉన్న సమయంలో పార్టీ నాయకత్వం నామినేటెడ్ పదవులు కానీ, ఉద్యమకారులను ఆదుకున్న పరిస్థితి లేకపోవడంతోపాటు ఇక్కడ ఎమ్మెల్యేగా, ఇంఛార్జ్‌గా ఉన్న వ్యక్తులు వారిని దూరం పెట్టడంతో ఇప్పటికే పలువురు ఉద్యమకారులు పార్టీ పట్ల అసంతృప్తితో రగిలి పోతున్నారు. ఇటీవల హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో జూన్ 2న నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆ పార్టీలో ఉన్న అసంతృప్తి ఒక్కసారిగా బహిర్గతమైంది. ఇతర పార్టీల్లో వెళ్లిన వారి స్థానంలో ఖాళీ అయిన పదవుల్లో కొత్త వారిని నియమించకపోవడం, ఉద్యమ కారులకు గుర్తింపు లేకపోవడం, పూర్తి స్థాయిలో నియోజకవర్గ ఇంఛార్జ్ ఇక్కడ పార్టీని నడిపించి సమన్వయం చేసే పరిస్థితి లేకపోవడంతో కారు స్టీరింగ్ కంట్రోల్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత త్వరలో రాబోయే పంచాయితీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలతోపాటు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని ఎన్నికలకు సిద్ధం చేసే పరిస్థితి లేకుండా పోయింది. నియోజకవర్గంలోని పలు గ్రామాలతోపాటు మండలాల్లో నాయకత్వం సమస్య, కొత్తగా పార్టీ బాధ్యులను నియమించకపోవడం, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయకపోవడం వంటి కారణాల వల్ల నియోజకవర్గంలో పార్టీ క్రమేణా దెబ్బతింటుంది. కొంత మంది నాయకులు ఇప్పటికే పార్టీని వీడగా స్థానిక సంస్థల ఎన్నికల నాటికి మరికొంత మంది నాయకులు ఈ పార్టీని వీడే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులే గుసగుసలాడుతున్నారు. పార్టీ రాష్ట్ర, జిల్లా నాయ కత్వం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు పూర్తిస్థాయిలో నియోజకవర్గ ఇంఛార్జ్‌ని నియమించడంతోపాటు, నాయకుల మధ్య

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు

### -నాయబ్ తహాశీల్దార్ రజనీకాంత్

*మిర్యాలగూడ, మే 5 ప్రభాతవార్త*

రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతిరెవిన్యూ సదస్సులను నిర్వహిస్తుందని మిర్యాలగూడ నాయబ్ తహాశీల్దార్ రజనీకాంత్ అన్నారు.గురువారం మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులోపాల్గొని మాట్లాడారు. నూతన భూ భారతి చట్టం 2025 రెవిన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ అదేశాల మేరకు జూన్ 20 వరకు మండలంలో అన్ని రెవిన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించి భూ సమస్యలుఉన్న రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అర్ఐ సత్యనారాయణ, జూనియర్లు



కత్తి శివారెడ్డి,మృదుల,శంకర్, గ్రామ కార్యదర్శి మురళిమోహన్ పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, మే 5 ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. గురువారం ప్రపంచపర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జ్యోతిరావ్పూలే భవన్, సంత్సే వాలాల్భవన్, అంబేద్కర్ భవన్పరిసరాలలో మొక్కలు నాటి మాట్లాడారు. రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం వలన పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుంది అన్నారు.కాలుష్య నిర్మూలన పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో తమ పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటాలనికోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, డిఇ వెంకన్న, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జ్ఞానేశ్వరి, మెప్మా పిఅర్సి బక్కయ్య,



సీనియర్ అసిస్టెంట్ శంకర్, మున్సిపల్ ఉద్యోగ సిబ్బంది దయాకర్రెడ్డి, మెప్మా మహిళా సంఘాల సభ్యులు, అర్పిలు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్అర్

*ర్యాలగూడ, మే 5 ప్రభాతవార్త*



దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో గురువారం జరిగిన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలోమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతలను పూజించడంతెలంగాణలో అనాదిగా వస్తున్న అచారం అని, ప్రజలు భక్తిభావన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, చల్లా అంజిరెడ్డి, గాలం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*మాడుగులపల్లి, జూన్ 05 ప్రభాత వార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించే ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో ఉద్యమంలా చేపట్టి విజయవంతం చేయాలని,మండల విద్యాధికారిని సిఎచ్ వెంకటమ్మ అన్నారు. గురువారం స్థానికంగా ఆమె బడిబాట కార్యక్రమ షెడ్యూల్ ని విడుదల చేస్తూ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు, ప్రజా



ప్రతినిధులు,యువజన, సామాజిక సేవా కార్యకర్తలతో పాటు మహిళా స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ర్యాలీలు నిర్వహించడంతోపాటు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠ శాలల ప్రాధాన్యా లను వివరిస్తూ విస్తృత ప్రచారం చేపట్టా లన్నారు. అవగాహన ర్యాలీలు నిర్వహించి సామూహిక అక్షరాభ్యాస కార్య్ర కమాలు, డ్రాప్ అవుట్స్ పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి బడి వీడు పిల్లలందరినీ బడిలో చేరేలా కృషి చేయాలన్నారు. ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించాలన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి

### -మిర్యాలగూడ ఎఫ్అర్ఓ గౌతమ్



*మిర్యాలగూడ, మే 5 ప్రభాతవార్త*

కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని మిర్యాలగూడ ఫారెస్ట్రేంజ్ అఫీసర్ గౌతమ్ అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా ప్లాస్టిక్ రహిత పర్యావరణంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతర మొక్కలు నాటారు.అనంతరం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలోకేంద్రీయ విద్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కల్పించి క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎఫ్ఎస్ఓ సంతోష్కుమార్, దామరచర్ల ఎఫ్ఎస్ఓ అశోక్రెడ్డి, ఎఫ్బిఓఎస్ విక్రమ్, కవిత,ముఖేష్, మమత, జూనియర్ అసిస్టెంట్ తక్కెళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి బాగుంటే నే ప్రజలు బాగుంటారు

*మిర్యాలగూడ: మే 5 ప్రభాతవార్త*



ప్రకృతి బాగుంటేనే ప్రజలు బాగుంటారని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ హెడ్ బోర్డ్ మెంబర్ నూనె సుదర్శన్ అన్నారు. గురువారంప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన సభ్యులు ప్లాస్టిక్ నియంత్రించి పర్యావరణాన్ని పరిరక్షి స్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రకృతిని కాపాడటంలో అందరూ బాధ్యత గా వ్యవహారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజినల్ ట్రెజరర్ కోట సరిత, మిర్యాలగూడ స్ఫూర్తి క్లబ్ ప్రెసిడెంట్ మామిడి సత్యనారాయణ యాదవ్. సెక్రటరీ మామిడి రోజ చేంజ్ మేకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఉత్తరాఖండ్ ఎంపీ నరేష్ బన్సల్

*భువనగిరి, జూన్ 5 ప్రభాతవా*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి వారిని ఉత్తరాఖండ్ రాజ్యసభ ఎంపీ నరేష్ బన్సల్ కుటుంబ సభ్యులతో కలసి గురువారం సాయంత్రం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధానాలయంలో స్వయంభులను దర్శించుకోగా ఆలయ అర్చకులు గోత్రనామాచనలు అష్టోత్తర పూజలు నిర్వహించారు. లేదా ఆశీర్వచనం మంటపంలో అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేశారు. అర్చకులు కండువా, పూలమాల తో సత్కరించి శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# బొడ్రాయి ప్రతిష్ట, గుళ్ల నిర్మాణానికి కమిటీ ఏర్పాటు

*మాడుగులపల్లి, జూన్ 05ప్రభాతవార్త*

మండలంలోని, భీమనపల్లి గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా, బొడ్రాయి ప్రతిష్ట, గ్రామ దేవతల గుళ్ల నిర్మానం చేపట్టాలనే గ్రామస్తుల ఆలోచన మేరకు, గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు, కమిటీ నిర్ణయం ప్రకారమే కార్యక్రమాలు చేపట్టానున్నట్లు కమిటీ సభ్యులు,కదిమళ్ల మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్, నంద్యాల లచ్చయ్య, నామిరెడ్డి సంతోష్ రెడ్డి, కుంచం రామోజీ ఖానాపురం శ్రీనివాస్,నంద్యాల అశోక్, నంద్యాల జానీ, చెడుపల్లి దానేలు, ఎర్కచర్ల శ్రీను, మేడి కిషోర్, కొండేటి శ్రీనివాస్ లు తెలిపారు,ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్ట స్థలదాత కందిమళ్ళ వసంత, అమృత రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార ఉద్యమాలే సిపిఐ లక్ష్యం



*హుజూర్ నగర్ టౌన్, జూన్ 5, ప్రభాతవార్త :*

దేశంలోని అన్ని వర్గాల ప్రజల సమ స్యల పరిష్కారమే సిపిఐ పార్టీ లక్ష్య మని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్ట ణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాల యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమ సమాజం,ఆర్థిక సమానత్వం సాధన తో పాటు, కార్పొ రేట్ శక్తుల దోపిడిని నిరంతరం సిపిఐ పార్టీ వ్యతిరేకిస్తుందని వారు అన్నారు. రైతుల, చేతివృత్తుల, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలతో ముందుకు సాగుతున్న పార్టీ సిపిఐ అన్నారు. విద్యా, ఉపాధి ఆరోగ్య రంగాలలో ప్రజలందరికీ సమా న అవకాశాలు ఉండాలని అనేక సంవత్సరాలుగా సిపిఐ పార్టీ అధికారంలో ఉన్న పాల కులతో పోరాడుతుందన్నారు. ఈనెల 8న సూర్యాపేట లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, ఈ మహాసభకు వివిధ హోదాలో ఉన్న పార్టీ రాష్ట్ర నాయకు లు పాల్గొంటారని హుజూర్ నగర్ ప్రాంత సిపిఐ నాయకులు, కార్యకర్తలు మహాసభకు తరలివచ్చి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ, జడ వెంకన్న, చక్రాల స్టాలిన్, మామిడి నరసయ్య చెన్నగాని సైదులు యల్లా వుల సురేందర్, చక్రాల వెంకటేశ్వర్లు, గొల్లగోపు వీరేశం, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవాలయం పునర్నిర్మాణానికి శంకుస్థాపన





*హుజూర్ నగర్ రూరల్, జూన్ 5, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డలో ముత్యాలమ్మ దేవత ఆలయ పునర్నిర్మాణపనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో అతి పురాతనమైన ముత్యాలమ్మ దేవాలయం



శిథిలావస్థకు చేరడంతో ఇటీవల నూతన ఆలయాన్నినిర్మాణం చేపట్టటానికి తొలగించారు. గురువారం నిర్వహించిన పూజాది కార్యక్రమాలలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం ,రక్షాబంధనం, నవగ్రహారాధన, అష్టదిక్పాలకులకు శాంతిపూజ, నవగ్రహ పూజ విశేషంగా నిర్వహించారు. గ్రామ పెద్దల చే అమ్మవారి విగ్రహానికి పూజలు నిర్వహించారు .అనంతరం నైవేద్యం సమర్పించి తీర్థ ప్రసాద వినియోగం జరిపారు .తదుపరి గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బూరుగడ్డ వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ ,కారింగుల రామకృష్ణ స్రవంతి ఘానాచారులు, కారంగుల సముద్ర ,సురుగు వెంకటమ్మ, బత్తిని లక్ష్మి ్మ, గువ్వల లక్ష్మి ్మ, ఎరగాని కిరణ్ గౌడ్, యరగాని నాగరాజు, కాసాని గురవయ్య, బత్తిని వెంకన్న, గువ్వల నాగేందర్, సురిగి గురవయ్య ,యరగాని గురవయ్య, అలీ ,గువ్వల గోపి ,కారంగుల దుర్గయ్య, కార్మికుల సైదులు, లావణ్య, యరగాని చిన్న నాగరాజు , యరగాని ఉదయ్, పూజారులు హరీష్ కుమార్ ఆచార్యులు, శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## జానల్ దీన్నేలో భూభారతి రెవెన్యూ సదస్సు




*నేరేడుచర్ల జూన్ 5 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం జానల్ దిన్న గ్రామంలో గురువారం తహసిల్దార్ సురగి సైదులు ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు, రైతుల నుండి భూ సమస్యలపైదరఖాస్తులను స్వీకరించి అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూరెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. భూ సమస్యలు పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, వీటి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. భూమికి సంబంధించిన ఏ సమస్య ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మోనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఆటోడ్రైవర్ వీరబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం



*హుజూర్ నగర్ టౌన్, జూన్ 5, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలో 14 వ వార్డులో ఇటీవల మృతి చెందిన ఆటో కార్మికుడు గొర్రె వీరబాబు కుటుంబానికి రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ నాయకులు రూ 50 వే ల 16 లు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ మాట్లాడుతూ పట్టణంలో 14 వార్డు తిలక్ నగర్ కు చెందిన తోటి ఆటో కార్మికుడు గొర్రె వీరబాబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో చనిపోగా మట్టపల్లి హుజూర్ నగర్ కు ఆటోలు నడిపే కార్మికు లందరూ కలిసి తమ వంతుగా 50,016 రూపాయలు, 25 కేజీ లు బియ్యం భార్య వీర కుమారికి అందజేశామన్నారు. అందరితో కలగోలుపుగా ఉండే మిత్రుడు గొర్రె వీరబాబు మరణించడం బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు రెడపంగు రాము కోశాధికారి మునగ సైదులు, నాయకులు జక్కుల శీను దగ్గుపాటి బాబురావు, కస్తాల రవి, పులిపాటి నాగరాజు, రాతికింది వెంకటరమణ, రాతి కింది నరసింహారావు, డి అనిల్, ఐల ప్రేమ్, ఎస్ కే హుసేన్, ఎస్ కే హబీబ్, ఎస్ డి నిజా ముద్దీన్, రాము, ఎస్కే ఖాదర్, రాజేష్ పాస్టర్, ఐత గాని వీర బాబు, సోమగాని నరసింహ, గొర్రె నరసింహారావు, నాగరాజు, జడ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం 27వ వార్డు మహిళా అధ్యక్షురాలు నియామకం

*హుజూర్ నగర్ టౌన్, జూన్ 5, ప్రభాతవార్త*



:హుజూర్ నగర్ పట్టణంలో ని 27 వార్డు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా రావినూతల ఇందిరమ్మ ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజక వర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస రావు గురువారం పట్టణం లో ని బీసీ భవన్లో నియామక పత్రం అంద జేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీసీ మహిళలకు జనాభా ప్రాతిపదిక న రిజర్వేషన్ కల్పించాల న్నారు. బీసీ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని గ్రామీణ ప్రాంతాల్లో బీసీ మహిళ చైతన్య పరుస్తూ ఒక బలమైన శక్తిగా వారు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షే మ సంఘం పట్టణ అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవింద రావు, ఉపాధ్యక్షులు చేపూరి నరసిం హచారి, చిలక రాజు అజయ్ కుమా ర్, వార్డు అధ్యక్షులు బండి నాగేశ్వర రావు యుగంధర చారి, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మ చారి, వేముల అఖిల్, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, కొట్టు శేఖర్, వెంకట రత్నం, క్రాంతి కుమార్, బ్రహ్మ చారి, కర్నే కృష్ణ వై లింగ రాజు వెంకట రమణ, రాగి రాజశేఖర్, ఒరుగంటి మధు తదితరులు పాల్గొన్నారు.




## చెరువు కట్టను అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

*నేరేడుచర్లజూన్ 5 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు కట్ట మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య డిమాడ్ చేశారు. గురువారం చెరువు కట్ట మట్టిని జేసీబీ సహకారంతో లారీలు, ట్రాక్టర్లలో తరలిస్తుండగా వెళ్లి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 640లో 77.22 ఏకరాల విస్తీర్ణం గల చెరువును చాలా వరకు చుట్టూత రైతులు ఆక్రమించుకోగా ప్రస్తుతం 40 ఏకరాలు కూడాలేదని గతంలో ఇదే విధంగా చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకొని అదికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో దీనినే అలుసుగా తీసుకున్న కొంత మంది మట్టి వ్యాపారులు ఇప్పుడు మరోసారి ఏకంగా చెరువు కట్టను తోడేస్తూ మట్టిని తరలించకపోయి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు, వర్షాకాలం చెరువు నిండితే కట్టబలహీన పడి తెగిపోయి ప్రమాధం సంభవించే అవకాశం ఉందని, అధికారులు స్పంధించి అక్రమంగా మట్టిని తరలించిన వారిపై చర్యలు తీసుకోని చెరువును పరిరక్షి ంచాలని కోరారు.

## పర్యావరణాన్ని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





*నేరేడుచర్లజూన్ 5 ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ్ల తహసీల్దార్ సైదులు అన్నారు. ప్రపంచ గురువారం జానల్ దిన్న గ్రామంలో మొక్కలు నాటి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని, కాలుష్య నిర్మూలన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సయ్య, కార్యదర్శి వర్య, నాయకులు రాపోలు నవీన్ కుమార్, తక్కళ్ల నాగార్జున, హోంగార్డు నాగరాజు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు,

్లలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి యూసుఫ్, చింతకుంట్ల పూర్ణచంద్రా రెడ్డి, శ్రీను, ఏసు, ప్రదీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## జీవ వైవిధ్యం దెబ్బతినకుండా చూడాలి

*చండూరు,5జూన్.ప్రభాతవార్త:*

మానవ జీవనశైలి కారణంగా పర్యావరణంపై కాలుష్యం పెరిగి భూగోళం వేడెక్కి జీవ వైవిధ్యం దెబ్బతింటుందని సామాజిక ఉధ్యమనాయకులు, భారతీయ జనతా కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల జనార్ధన్‌రెడ్డి అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం

# బిల్లులు చెల్లించకపోతే సీఎం సభను అడ్డుకుంటాం

*రాజపేట జూన్ 5 ప్రభాతవా ర్త*

రాష్ట్రంలోని సర్పంచుల బకాయి బిల్లులు చెల్లించకపోతే తిరుమలాపురం సీఎం సభను అడ్డుకుంటామని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడిన రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే సీఎం రేవంత్ రెడ్డిని అడ్డుకుంటాం తక్షణమే పెండింగ్ బిల్లులు రిలీజ్ చేయాలని



లేకుంటే తుర్కపల్లి మండలంలో పర్యటన సీఎం రేవంత్ రెడ్డిని అడ్డుకుంటామని హెచ్చరించారు. గత 15 రోజుల క్రితం 153 కోట్లు రూపాయలు పంచాయతీలకు నిధులు ఇచ్చామని ప్రభుత్వం తప్పుడు సమాచారం చేశారాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇస్తా అని మాట ఇచ్చి 17 నెలలు అవుతున్నప్పటికీ ఇవ్వలేదని, ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బిల్లులు ఇచ్చి సర్పంచులను ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మెడబోయిన గణేష్, బట్కిరి బీరప్ప, ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, చుల్లేరు బీరప్ప, పండరి గౌడ్, రామచందర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

*రాజాపేట, జూన్ 5 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల (జీపీఓ) నియామకం జరుగుతుందని తెలంగాణ పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులసంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ అన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించబోతున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందన్నారు. జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కృషి ఫలితంగా, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి. లచ్చి రెడ్డి, పూర్వ గ్రామ రెవెన్యూ అధికారు ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు తో ఇదంతా సాధ్యమైం దన్నారు. జీపీఓల నియామకానికి సంబంధించిన



ప్రక్రియ వేగవంతంగా సాగు తుందని, భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే లక్ష్యంతోనే రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందని, భూ భారతిపై భూ యజమానులకు, రైతులకు, ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూసే బాధ్యత నాదే

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

*· మునుగోడు జూన్ 05 ప్రభాత వార్త*

పార్టీలకతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని, నిరుపేదలు అందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత నాదేనని వ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో మాట్లాడుతూ నియోజకవర్గంలో కనీసం పది వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు కావాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇల్లు రానివారు ఎట్టి పరిస్థితిలో బాధ పడొద్దని, భయపడవద్దని, అధైర్య పడకూడదని అన్నారు. మొదటి విడతన అర్హులైన నిరుపేదలకు 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుండగా, తక్కినవారందరికీ రెండవ విడతలో ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పది సంవత్సరాలలో ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇల్లు కట్టిన పాపాన పోలేదన్నారు. అర్హులు ఏ ఒక్కరు ఇందిరమ్మ ఇళ్లు లేకుండా ఉండరాదని, అదే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ఇల్లు రాకూడదని, ఈ బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. కొంత మంది నిరుపేదలు ఇదివరకే బేస్మెంట్ నిర్మించు కున్నారని, అలాంటి వారికి సైతం ఇల్లు ఇచ్చే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఇళ్ల కేటాయింపులో పూర్తి పారదర్శకంగా ఉండాలని, ప్రభుత్వం ఇంటి కోసం మంజూరు చేస్తున్న 5 లక్షల రూపాయలు సరిపోవని ,ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నల్గొండ జిల్లాలోని అన్ని సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నందున డిస్కౌంట్ పై సిమెంట్ ఇచ్చే విధంగా లబ్ధిదారులకు మేలు జరిగేలా మాట్లాడతానన్నారు. తాను నిరంతరం ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కృషి చేస్తాన న్నారు. నిరుపేద కుటుంబాల అందరికీ సొంతింటి



కళ నెరవేరే వరకూ తను పోరాడుతానని అన్నారు.

శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సంవత్సరాల తరబడి పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం సంతోషమని అన్నారు. నియోజకవర్గంలో సుమారు పది వేల మంది వరకు నిరుపేదలు ఉన్నారని, వారందరికీ ఇల్లు రావాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవ ర్గం పూర్తిగా ఫ్లోరైడ్ ప్రాంతమని ,సుమారు 1500 ఫీట్లు బోరూ వేసినా నీరు పడని పరిస్థితి ఉందని, అర్హులకే అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులపై ఉందని, అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంద న్నారు. డిండి, ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణ వెల్లంల సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే మునుగోడు సస్యశ్యామలం అవుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిమాట్లాడుతూ ఇల్లు అనేది ఇల్లు మాత్రమే కాదని, ఆత్మ గౌరవం పెంచే కార్యక్రమం అన్నారు . ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా తయారు చేశామని, 200 మంది లబ్ధిదారులకు ఒక గజటెడ్ అధికారిని నియమించి జాబితాను పరిశీలించి జిల్లాస్థాయిలో వచ్చిన జాబితాను 5!! ర్యాండం పరిశీలన చేసి లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు.

నియోజకవర్గం లో గురువారం 2100 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇళ్ల పట్టాలు పొందినవారు 30 రోజుల్లో ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేయాలన్నారు. స్థానిక



ఇసుక రీచుల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు లకు ఇసుకను ఉచితంగా ఇస్తామని, లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, 600 చదరపు అడుగులకు పరిమితం కావాలని, ఇండ్లు పూర్తయ్యేలోపు 5 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో వేస్తామ ని, లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే జిల్లా గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ ఇందిరమ్మ ఇండ్ల నియమ నిబంధనలు, నిర్దేశాలు, బిల్లుల చెల్లింపు, తదితర అంశాలను వివరించారు. అనంతరం మునుగోడు నియోజకవర్గం పరిధిలోని మండలాల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన చండూరు మండలం పుల్లెముల గ్రామానికి చెందిన దండు ప్రేమలత ,మరో లబ్ధిదారు అబీదలు పేదలకు గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం సంతోషమని, ఇందుకు ప్రభుత్వానికి, శాసనస భ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల గూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, ఎంపీడీవోలు, తహాశీల్దారులు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు హాజరయ్యారు.

# ట్రాక్టర్ పల్టీ..... రైతు మృతి

*గరిడేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త :*

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టి ఒక రైతు మృతి చెందిన సంఘటన సర్వారం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కర్నాటి ఉపేందర్ రెడ్డి (35) తన పొలంలో దుక్కి దున్ని ట్రాక్టర్ పై ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో ఉపేందర్ రెడ్డి పై ఇంజన్ పడటంతో చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు ఉపేందర్ రెడ్డి కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# యాదగిరి గుట్ట వార్త



## నర్సాపురం, బూరుగుపల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సులు

*రాజాపేట జూన్ 5 ప్రభాతవార్త*



రాజాపేట మండలంలో గురువారం నర్సాపురం, బూరుగుపల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు జరిగాయి. రైతుల సమస్యల పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ సదస్సులు కొనసాగిస్తూ దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత చెప్పారు. బూరుగుపల్లి గ్రామంలోని రెవెన్యూ సదస్సుకు తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత నాయకత్వం వహించగా నరసాపురం గ్రామంలోని రెవెన్యూ సదస్సుకు నాయబ్ తహసిల్దార్ షేరి వెంకటేశ్వర్ రెడ్డి నాయకత్వం వహించారు. ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించి రసీదు అందజేశారు.

## రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

*రాజాపేట జూన్ 5 ప్రభాతవార్త*



భువనగిరి లో వివేరా హోటల్ లో 6న ఏర్పాటు చేసిన రెవెన్యూ ఉద్యోగ సంఘాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి నల్లగొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి జిల్లా పూర్వ వీఆర్వోలందరు తరలివచ్చి జయప్రదం చేయాలని పూర్వ వీఆర్వోల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాగా రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, టీజీటిఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు, టీజీటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి .. రమేష్ పాక, రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహన్, టీజీటిఏ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రాధా, టీజీఆర్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రామిరెడ్డి, భిక్షం, ఉమ్మడి జిల్లాలో అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతున్నారన్నారు. పూర్వవిఆర్వో సోదర, సోదరీమ ణులందరూ పూర్తిస్థాయిలో తరలివచ్చి రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు రెవెన్యూ ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా భువనగిరిలో జరగనున్న రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరూ పాల్గొనాలన్నారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి..

*.ఆలేరు జూన్ 5 ప్రభాతవా ర్త*



సాయి గూడెం గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి కోటగిరి ప్రత్యూష అన్నారు. గురువారం సాయి గూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా కోటగిరి ప్రత్యూష బాధితులు స్వీకరించారు. ా బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం అన్ని రంగాల్లో సమిష్టిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో , ఉపాధ్యక్షుడు ఇంజరాజు, మాజీ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి, అంజద్, ముద్దేపాక శీను, సీనియర్ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, ముద్దేపాక లక్ష్మయ్య, భీమగాని నరసింహులు, చింతకాయల అంజయ్య, బండి శ్రీనివాస్, బొప్పాపురం వెంకటేష్, సంగీ స్వామి, బొడ్డు మహేందర్, అల్వాల బాలకృష్ణ, ముద్దేపాక దయాకర్, ముద్దేపాక సురేష్, కిష్టయ్య, కట్టెగుమ్మల సిద్ధారెడ్డి, అలవాల చంటి, పిల్లిట్ల సురేష్, ఉప్పలయ్య, రాంనర్సయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణ అందరి బాధ్యత



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

భావితరాలకు మంచి పర్యావరణ అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షి ంచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో వారి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటె కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ, జిల్లా అదనపు కలెక్టర్ రేవెన్యు పి.రాంబాబు, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు.గ్రామాలలో బిగ్ డ్రైవ్ చేపట్టి లక్షలలో మొక్కలు నాటే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. మునిసిపాలిటీలలో ఉన్న పార్కులలో ఇంకా సుందరీకరణ చేయాలని, కెమికల్ మొక్కలు నాటాలని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆక్సిజన్ పార్కులను హైలెట్ చేయాలని, పాఠశాలలు తెరిచిన తర్వాత పిల్లలను వనభోజనాలకు తీసుకువెళ్లి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. మొక్కలు పెంచడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,జిల్లాలోని పాఠశాలలలో, హాస్టల్స్ లలో, రెసిడెన్షియల్ స్కూళ్లలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ డిటీడిఒ శంకర్కు తెలిపారు. అన్ని చోట్ల రోడ్లకు ఇరుపక్కల మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ మాట్లాడుతూ పరిశ్రమల వలన గ్రీనరీ తగ్గిపోతుందని అందరూ తమ వంతు కృషిగా పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.రాబోయే వనమోత్సవ కార్యక్రమాల్లో అన్ని శాఖలు తమకు ఇచ్చిన లక్ష్యాలను అధిగమించి మొక్కలు నాటాలని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్ అధికారి శ్రీనివాస్ డి సి ఓ పద్మ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆర్డీవో వేణుమాధవ్, ఎఫ్ ఆర్ వో ఎస్ ఆనంద రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, మంజుల, వెంకటేశ్వర్లు, గోపి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .




## రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం సూర్యాపేట జిల్లాలోని టేకుమట్ల రెవెన్యూ గ్రామంలో రైతు వేదికలో జరిగిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు . రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధించిన సమస్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డేస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుకి భూమి ఒక నమ్మకమని గతంలో జరిగిన తప్పులను సవరించుటకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చిందని జూన్ 3 తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరించి భూ భారత్ చట్టంలో పొందుపరిచిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గ నిర్దేశం చేశామని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. టేకుమట్లలో జరిగిన రెవెన్యూ సదస్సుకు 59 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. తన సమస్యపై వచ్చిన పబ్బు శివయ్యకు కలెక్టర్ దరఖాస్తు స్వీకరించి రసీదు అందజేశారు. ప్రతి రైతు దరఖాస్తులను అందజేసి రసీదు పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ కృష్ణయ్య ఆర్ ఐ గోపి ఆపరేటర్ సందీప్ సిబ్బంది పాల్గొన్నారు

# గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

సూర్యాపేట టౌన్, జూన్ 05, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కొత్త బస్టాండ్ వరకు వాక్ ఫర్ బెటర్ ఎన్విరాన్మెంట్ అంశంపై సింగిల్ యూస్ ప్లాస్టిక్ తిరస్కరించడంపై ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ ర్యాలీని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సలహాదారుడు జె. శశిధర్ మరియు మున్సిపల్ కమిషనర్ లు ప్రారంభించి ప్రతి ఒక్కరం పర్యావరణ పరిరక్షణకు బాధ్యులం అన్నారు. అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరూ ప్రకృతిని గౌరవిస్తూ గాలి,నీరు ఆహారాన్ని కలుషితం కాకుండా కాపుడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు పర్యావరణ పరిరక్షణ నినాదాలు చెబుతూ ప్లకార్డ్ తో ర్యాలీని నిర్వహించారు దశరథ ఫౌండేషన్ కొరివిపల్లి కృష్ణ సహకారంతో ఉచితంగా చేతి సంచులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, బొలిశెట్టి మధు, గుండూరి కృపాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, వనమాల వెంకటేశ్వర్లు, మీలా మహదేవ్, తల్లాడ రామచంద్రయ్య, సోమా సురేష్, ఆనంతుల సువర్ణ లక్ష్మీ ్మ, ముప్పారపు విజయలక్ష్మీ ్మ డా. శిరీష,డా.అలేఖ్య, యామా రజని, బండి రాధాకృష్ణ రెడ్డి, నల్లపాటి మమత,మున్సిపల్ సిబ్బంది,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ సంతోషిమాత బ్రహ్మోత్సవం

సూర్యాపేట టౌన్, జూన్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయం ప్రతిష్ఠించి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం దేవాలయంలో బ్రహ్మోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివ రామ కృష్ణ శర్మ శ్రీ సంతోషిమాత, శ్రీ సత్య సాంబశివుడు, శ్రీ లక్ష్మీ ్మ గణపతి, క్షేత్రపాలక ఆంజనేయస్వామి, సంతాన నాగదేవత ,మానస దేవి మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు అలంకరణలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో సామూహికంగా కుంకుమార్చన పుష్పార్చన, గాజుల పూజ, పసుపు కొమ్ముల పూజలు నిర్వహించారు. అనంతరం రుద్ర, లలిత, గణపతి హోమాన్ని నిర్వహించి మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ సంతోషిమాత అమ్మవారికి త్రిభువన మహా సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించి భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బెలిదే అశోక్, కమిటీ సభ్యులు దేవర్శెట్టి సోమయ్య, యమ వెంకటేశ్వర్లు, మహంకాళి ఉపేందర్, గోపారపు రాజు, బ్రాహ్మ0డ్లపల్లి నాగమణి, కర్నాటి సూర్యకళ ,కక్కిరేణి పద్మ, మహంకాళి కవిత, ముదిరెడ్డి ప్రభావతి,గోపారపు స్వరూప రాణి, బచ్చు నీరజ, ఒరుగంటి కనకరత్నం, జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. .

# జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ హెల్త్ సెంటర్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు

సూర్యాపేట టౌన్, జూన్ 05, ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రాజీవ్ నగర్ నందు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది డిఎంహెచ్వో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన విధి బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని క్లాత్ సంచులను ఉపయోగించాలని సూచించారు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారణకు కృషి, చేయాలి అని ప్రతి ఒక్క రు తమ ఇంటి ఆవరణలో, ఈతర ప్రదేశాల లో మొక్కలు నాటడం తప్పకుండ నిర్వహించాలని సూచించారు వాడడం వల్ల వచ్చేటువంటి జబ్బుల గురించి వివరించారు ముఖ్యంగా క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు క్యాన్సరు చర్మం , లివర్ సంబంధిత వ్యాధులు రావద్దు అనుకుంటే ప్రతి ఒక్క ఇంట్లో సాధారణ జీవనశైలిలో గాని శుభకార్యంలో గాని ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తూ కార్యక్రమాల నిర్వహించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ మనోహరి డాక్టర్ నాగరాజు,పి ఓ ఎన్ యు హెచ్ఎం డాక్టర్ హర్షిత పి ఓ ఎన్ సి డి, డిస్ట్రిక్ ఎపిటమాలజిస్ట్ డాక్టర్ ఆకుల సతీష్ స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిప్రసాద్ పాల్గొన్నారు....




# జిల్లాలో 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట )

జిల్లాలో ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సివిల్ సప్లై అధికారి, డి యం, డి ఆర్ డి ఏ పిడి, మెప్మా, డి సి ఓ, వ్యవసాయ అధికారులతో ధాన్యం కొనుగోలు పూర్తి అయిన సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐ కే పి, మెప్మా, సహకార సంఘాలు, మార్కెటింగ్ లు లాంటి వివిధ శాఖలు సమన్వయము చేసుకుంటు జిల్లాలో 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినందుకు అధికారులను అభినందించారు.ట్రక్ షీట్ ఆన్లైన్ లో నమోదు చేసిన 48 గంటలలోనే రైతులకి డబ్బులు జమ చేయటం జరుగుతుందని తెలిపారు.వచ్చే సీజన్ నాటికి ప్రతి సెంటర్ లో పాడి క్లీనర్స్ ఉండేలా కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని డి ఆర్ డి ఏ పిడి ని, డి సి ఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సీజన్ లో ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు జరిగితే వాటిని వచ్చే సీజన్ నాటికి పునరావృతం కాకుండా సరిదిద్దుకోవాలని అధికారులకి సూచించారు.కేసులు నమోదు అయిన మిల్లర్లు పై కఠిన చర్యలు తీసుకోవాలని, అట్టి మిల్లులపై రోజు వారి నివేదికలు తమకి సమర్పించాలని అధికారులకి సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం జూన్, జులై, ఆగస్టు(3) నెలలకి కలిపి ఒకేసారి సన్నబియ్యం చివరి కార్డు వరకు అందేలా జూన్ 30 వరకు పంపిణీ కొనసాగుతుందని లబ్దిదారులు ఒకేసారి రేషన్ షాప్ లకి ఎక్కువగా వస్తే ఎక్కువ సేపు నిల్చోవాల్సి వస్తుంది కాబట్టి రోజు కొంతమంది వచ్చేలా చూసుకోవాలని కలెక్టర్ అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి వివి అప్పారావు,సివిల్ సప్లై డి యం ప్రసాద్, సివిల్ సప్లై అధికారి శ్రీనివాసరెడ్డి, డి సి ఓ పద్మ, మెప్మా పిడి రేణుక, అగ్రికల్చర్ అధికారి ప్రణవి,సివిల్ సప్లై డి టి లు, ఆర్ ఐ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించే పద్ధతులు పాటించాలి

చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త, వ్యవసాయంలో రైతులు తక్కువ పెట్టు ఎక్కువ దిగుబడులను సాధించే పద్ధతులను పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుజాత, డాక్టర్ వాణిశ్రీ లు తెలిపారు. చౌటుప్పల్ మండలం పన్నతగి గ్రామంలోని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డా. సుజాత, డా.వాణిశ్రీ లు మాట్లాడుతూ వ్యవసాయంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతులు, తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం, ఎరువులు, పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరిచుకోవటం, సాగునీటిని ఆదా చేసే మార్గాలను, పంట మార్పిడి, చెట్లను పెంచుట, వరి, పత్తి పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారంను రైతులకు



వివరించారు. మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ రైతులందరూ జిలుగ లాంటి పచ్చిరొట్ట ఎరువులు వేసుకోవాలని, పిఎస్ బి ఎరువులని వాడి అధిక దిగుబడి పొందాలని, రైతులందరూ వరి సూటి రకం ఎరువులు వాడి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బోయ వెంకట్, మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, సింగిల్ విండో మాజీ చైర్మన్ చీర్కే సంజీవరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వెన్నెల, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త,



ప్రపంచ పర్యావరణ దినోత్సవం చౌటుప్పల్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి లు పలు వార్డులలో మొక్కలు నాటి నీరు పోశారు. స్థానిక నాగుల కుంటలో ఉన్న వ్యర్థాలను, ప్లాస్టిక్ ను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ పోలోజు వనజ అనిల్, మార్కెట్ డైరెక్టర్ ఢిల్లీ చంద్రకళ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దండు మల్కాపురంలో.....ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దండు మల్కాపురం రైతు వేదిక వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావ్య, పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు. అదే



విదంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని దివీస్ పరిశ్రమలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ పర్యావరణ భద్రతా సూచిక కరపత్రాలను ఆవిష్కరించి పరిశ్రమ ఉద్యోగులకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ కాలుష్యం గురించి పరిశ్రమ ఉద్యోగులకు పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ప్లాస్టిక్ రహిత పర్యావరణము కోసం ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ లు జి హేమంత్ కుమార్, పి శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్లు పెండ్యాల సుధాకర్, జి బాలకిషోర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డి వి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు. పంతంగి గ్రామంలో.... చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సహస్ర ఫౌండేషన్ మిషన్ గ్రీన్ ఇండియాలో భాగంగా గ్రామ పిహెచ్ సీ సెంటర్ ఆవరణంలో, పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్, సిఎచ్వో జ్యోతి, సాయి, లింగస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

హాలియా, ప్రభాతవార్త, జూన్ 5:

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని తల్లిదండ్రుల పేరుతో సంరక్షి ంచాలని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గా రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మలిరెడ్డి లింగారెడ్డి వెంచర్ లో ఏక్ ఫెడ్ మా కే నామ్ థీమ్ తో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలన్న సంకల్పంతో హాలియా పురపాలక సంఘం ఈ విధంగా ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, మెప్మా, టిఎంసి, ఆర్పీలు, మున్సిపాలిటీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, సమాజ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

డివిజన్ సెక్షన్ .. ..ఆఫీసర్ రమేష్



**నాగార్జునసాగర్ , ప్రభాతవార్త జూన్5** పర్యావరణాన్ని పరిరక్షి ంచడంలో అందరికీ బాధ్యత ఉంటుందని నాగార్జునసాగర్ ఫారెస్ట్ డివిజన్ సెక్షన్ ఆఫీసర్ రమేష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అటవీ శాఖ ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు గురువారం నాగార్జున సాగర్ ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని అర్బన్ పార్క్ అటవీ ప్రాంతంలో పాటు పొట్టి చలమ సమీపంలోని సమ్మక్క సారక్క దేవాలయం నుండి నెల్లికల్ క్రాస్ రోడ్డు వరకు రోడ్డు ఇరువైపులా అటవీ ప్రాంతంలో ఉన్న ప్రదేశాలలోని ప్లాస్టిక్ సీసాలను, ప్లాస్టిక్ వస్తువులను ఏరివేశారు. దీంతోపాటు అర్బన్ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్లాస్టిక్ ను వినియోగించడం వలన కలిగే నష్టాల గురించి మరియు పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రవీందర్ రెడ్డి,సిహెచ్ రాములు, శేఖర్ రెడ్డి మరియు అటవీశాఖ సిబ్బంది, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.




## భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి . జూన్ 5. ప్రభాతవార్త,



రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ దయానందం అన్నారు. గురువారం మండల పరిధిలోని రావులపల్లి, సంగెం గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని, భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. రావులపల్లిలో115, సంగెంలో53 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రవీందర్ రెడ్డి, శ్రీను, జూనియర్ అసిస్టెంట్ జోహార్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీరేశం



**కట్టంగూర్, జూన్ 5, ప్రభాతవార్త** మండలంలోని పామున్ గుండ్లకు చెందిన నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం బండారు కృష్ణను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. అదేవిధంగా మండలంలోని పామనగుండ్లలో బర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మాజీ సర్పంచులు బూరుగు శీను, పులిగిల్ల అంజయ్య, పార్టీ నాయకులు కనుకుల ధర్మారెడ్డి, అయితగోని నరసింహగౌడ్, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, గోశిక అంజన్ కుమార్, బండారు ఆనంద్, ఐతగోని సైదులు గౌడ్, మేడి విజయ్ కుమార్, మద్దెల గణేష్, కొంపెల్లి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దెల ప్రసాద్ మృతి బాధాకరం

రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూన్ 05, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే బాలు నాయక్ మామ మద్దెల ప్రసాద్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం పట్టణంలో ప్రసాద్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలిపారు. ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## వైద్య శిబిరం నిర్వహణ అభినందనీయం

(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ృపారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని వారి ఆరోగ్య పరిరక్షణ కొరకు మున్సిపాల్టీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.100 రోజుల ప్రణాళిక లో భాగంగా సూర్యాపేట మున్సిపాల్టీలో పారిశుద్ధ్య విభాగం సిబ్బందికి ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు పరిశీలించి, కార్మికుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంపు లో పరిక్ష ల అనంతరం ఎవరికి ఆయిన జబ్బు ఉన్నదని తేలితే వారిని పై ఆసుపత్రి పంపించి మెరుగైన వైద్యం అందించాలి అని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు, వెంటనే ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ కు నేరుగా ఫోన్ చేసి మున్సిపల్ సిబ్బందికి మెరుగు ఆయిన వైద్యం అందివ్వాలని తెలిపారు. ట్రిట్ మెంట్ విధానాన్ని దగ్గర ఉండి కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ పర్స



రాంబాబు,కమీషనర్ బి.శ్రీనివాస్,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,డాక్టర్ మల్హార్ ,డాక్టర్ ప్రవళిక,గౌస్ ,ఎస్.ఎస్.ఆర్ .ప్రసాద్ ,యాదగిరి వైద్య,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయినాథుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు జూన్ 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, హారతులు, అభిషేకములు, సహస్రనామ అర్చనలు, దైవనామ స్మరణభజనలు, కీర్తనలు, విశేష పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణు వ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వేపలమాధవరంలో భూ భారతి రెవిన్యూ సదస్సు

మేళ్లచెరువు జూన్ 5 ప్రభాతవార్త



మండలంలోని వేపలమాధవరంలో గురువారం భూ భారతి రెవినూ్య సదస్సు నిర్వహించారు. సదస్సు ప్రారంభసభలో తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ భూములు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు భూ భారతి రెవిన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని కోరారు. భూ భారతి చట్టం గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమాలలో రెవిన్యూ అధికారులు లూనావత్ శ్రీధర్‌నాయక్,రామిడి జానకిరాంరెడ్డి,మహ్మద్ మోషన్ బాబా,హసావత్ సుశీల,తోకల వెంకటే శ్వర్లు,ఇందిర, యూసుఫ్,నర్సింహారావు,శేఖర్‌బాబు,సునీల్,జానీ,కాశయ్య,మార్కు,గ్రామ కార్యదర్శి పందిళ్లపల్లి గురవారెడ్డి,సాదా వెంకన్న,మాజీ ప్రజాప్రతినిధులు ,గ్రామపెద్దలు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

సూర్యాపేట టౌన్, జూన్ 05 ప్రభాతవార్త:



గ్రీన్ క్లబ్ ఫౌండర్ ముప్పారపు నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని, మొక్కలను పెంచాలని, చేతి సంచి ఉపయోగించాలని,ఇంకుడు గుంతలు తీసుకుని భూగర్భ జలాలను కాపాడుకోవాలని,ప్లాస్టిక్ ప్యాకింగ్ ఆహారం తీసుకోవడంతో అనారోగ్యాల బారిన పడుతున్నారు అని పిల్లలకు అవగాహన కల్పించి తదుపరి వారి చేతుల మీదుగా ఆకుపచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభం చేశారు. తదుపరి బాల్ భవన్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటడం, సంరక్షణ బాధ్యత తీసుకోవాలని, మొక్కల వల్ల స్వచ్ఛమైన గాలి మరియు భూ తాపం తగ్గించడానికి వీలుంటుందని,నీడలో జీవులు సేద తీరుతాయని అన్నారు,ప్లాస్టిక్ కవర్ ప్యాకింగ్ కట్ చేసేటపుడు మూలను సమూలంగా కట్ చేయకుండా అతుకు ఉండేలా జాగ్రత్త పడితే చిన్న కటింగ్ పీస్ లు మట్టిలో కలవకుండా ఉంటాయని, టిఫిన్స్ కి వెళ్లినపుడు స్టీల్ బాక్స్ లో తెచ్చుకుంటే ఆరోగ్యం అని అన్నారు.ప్రకృతి పరిరక్షణకు అందరం అడుగులు ముందుకు వేసి చేయి చేయి కలుపుదాం అని,నేటి చిన్న పిల్లలు తమ చిన్న వయసు నుంచే మంచి పద్ధతుల్ని అలవాటు చేసుకోవడం వల్ల రేపటి భవిష్యత్తు ఆరోగ్యం గా నివాస యోగ్యంగా ఉంటుందని అన్నారు.అనంతరం అతిథుల చేతుల మీదుగా ఆకుపచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభం చేయగా ర్యాలీలో పాల్గొన్న స్టూడెంట్స్ కి వచ్చిన చెట్టు ప్రగతికి మెట్టు,చేతి సంచి ప్రగతికి మంచి,సింగిల్ ప్లాస్టిక్ తిరస్కరిద్దాం అంటూ శివసాయి పిరమిడ్ ట్రస్ట్ మెడిటేషన్ గురువు చెప్పగా చిన్నారులు వల్లేవేస్తూ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమై పోస్టాఫీస్ ముందు నుండి కల్నల్ చౌరస్తా మీదుగా తిరిగి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకోవడంతో ముగింపు జరిగిందని సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ కి, పాల్గొన్న స్టూడెంట్స్ మరియు పేరెంట్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పాల్గొన్న వారిలో బాల్ భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, ఉమ, సత్యనారాయణ సింగ్, అనిల్, సాయి, వీరు, పద్మ, తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**- ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ**

మేళ్లచెరువు జూన్ 5 ప్రభాతవార్త

మండలంలోని వెల్లటూరు గ్రామంలో గురువారం జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్య క్రమాల్లో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక ్కరు కృషి చేయాలని కోరారు. మల,మూత్రములు బహిరంగ ప్రదేశాలలో చేయకూడదని, ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకంను పూర్తిగా నిలుపుదల చేయాలని, పురవీధుల్లో చెత్త చెదారం లేకుండా చూడాలని, వాయుకాలుష్యం, శబ్దకాలుష్యం, రసాయన కాలుష్యముల నివారించే విధానముల గురించి వివరించారు. భారీ సంఖ్యలో మొక్కలు నాటాలని, శ్రద్ధగా చెట్లను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ కా ర్యదర్శి కొత్త ఉపేందర్‌తోపాటు గ్రామ పంచాయితీ సిబ ్బంది,ఉపాధి హామీసిబ్బంది,మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సారా కేసులోపట్టుబడిన వాహనాల వేలం

పాతుంగతుర్తి . జూన్ 5. ప్రభాతవార్త:



సారాయి కేసుల్లో పట్టుబడిన వాహనాలకు మండల కేంద్రంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో గురువారం వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ 20 ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించామన్నారు. ఈ వేలం పాటలో 18 వాహనాలను పలువురు దక్కించుకున్నారని అన్నారు .ఈ వేలం పాట ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ.2,90,280 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రజిత, డీటీఎఫ్ సీఐ స్టీఫెన్ సన్, ఎస్సైలు మూర్తి, జయప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

తుంగతుర్తి. జూన్ 5. ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనిజూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా కోరారు . గురువారం అంతర్జాతీయ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడుతూ మొక్కలను పరి రక్షి స్తే అవి మనల్ని రక్షి స్తాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్ ఉపాధ్యక్షులు కారింగుల వెంకటేశ్వర్లు సిఐలు నరసింహారావు రఘువీర్ రెడ్డి మొక్కలు నాటారు కార్యక్రమంలో న్యాయవాదులు రణధీర్ రాజారాం రవికుమార్ వజీర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

.తుంగతుర్తి . జూన్ 5.ప్రభాతవార్త:

కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ గురువారం తహసిల్దార్ కార్యాలయం ముందు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏకెఎంఎస్)ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, ఉపాధి హామీ పథకం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం చేసిన పనులకు కూడా ఈ రోజు వరకు కూలి పడని పరిస్థితి ఉంది అన్నారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో ఉపాధి హామీ కార్మికుల జీవనం గడవడం కష్టతరం అయిపోయిన నేటి తరుణంలో ఉపాధి హామీ కూలీలకు రోజు కనీస వేతనం 500 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. పని జరుగుతున్న ప్రదేశాలలో భద్రతకు సంబంధించిన కనీస సౌకర్యాల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. అర్హులైన ఉపాధి హామీ కూలీలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మన్న, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు వేర్పుల పరుశురాం, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ నాయకురాలు పేర్ల మల్లమ్మ, నాయకులు కందుకూరి కొండయ్య, తలారి మీనయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



## ప్లాస్టిక్ కాలుష్యంను అంతం చేద్దాం

**- మై హోం ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు**

మేళ్లచెరువు జూన్ 5 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహ సిమెంట్ ప్రాంగణంలో గురువారం జరిగిన ప్రపంచ వ్యావరణ దినోత్సవ కార్యక్రమాల్లో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావుమాట్లా డుతూ ప్లాస్టిక్ కాలుష్యంను అంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ గ్లాసులను, కవర్లను, వస్తువులను వాడవద్దని, గుడ్డ సంచులు వాడాలని, మొక ్కలు నాటా లని, శ్రద్ధగా చెట్లను పెంచాలని కోరారు. పెద్ద సంఖ్యలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాలలో పరిశ్రమ అధికారులు ఉత్తమ్‌సింగ్,శ్రీవాస్తవ,శ్రీనివాసరావు, నా గేశ్వం రావు, శ్రీరామ్,నాగరాజు,అశోక్,రవి,సూర్యతోపాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ,కార్మికులు, కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.



# కందిబండలో అంగరంగ వైభవంగా ప్రతిష్ట మహోత్సవములు

మేళ్లచెరువు జూన్ 5 ప్రభాతవార్త





మండలంలోని కందిబండ గ్రామంలో గురువారం శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామివారి నూతన దేవాలయంలో పునః ప్రతిష్ట కార్యక్రమాలు, గ్రామంలో బొడ్రాయి పునః ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. దేవాలయంలో సుప్రభాతసేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, అగ్ని ఆరాధన, యంత్ర అర్చన, రత్నన్యాసం, గర్తన్యాసం, ధాతున్యాసం, బీజన్యాసం, యంత్రస్థాపన, అష్టబంధనం, కళావాహన కళాన్యాసం, ప్రాణ ప్రతిష్ట, గోకుంభ కన్యఅగ్ని దృష్టి ప్రధ మ దర్శము, ప్రతిష్టాంగహోమమ, అంతహోమము, మహా పూర్ణాహుతి, విమాన శిఖర మహాకుంభాభిషేకము, అవబృదోత్స వం, ఆచార్య సన్మానము, బ్రహ్మాదోష మహదా ఆశీర్వచన మంగళశాసనములు, విజ్ఞాపనములు శాస్రోక్తంగా ఘనంగా జరిగాయి. బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా విఘ్నేశ్వరపూజ, జపానుష్టాన ము, కర్మణపుణ్యాహవచనము, గర్తన్యాసం, బీజన్యాసము, రత్నన్యాసము, ధాతున్యాసం, యంత్రస్థాపన, బింబస్థాపన, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసము, కళాహోమ ము, దృష్టి కుంభము, దీనుదర్శనము, మహాపూర్ణాహుతి, కలశ ద్వాసన, అవబృధమ మహా ఆశీర్వచనములు, మేళతాళములతో, మంగళ వాయిద్యాలతో శాస్రోక్త ంగా జరిగాయి. శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామివారి శాంతి కల్యాణ మహోత్సవ కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. సుమారు 10వేల మంది భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్య క్రమం ఉత్సాహభరితంగా సాగింది. గ్రామంలో ఉన్న సుమారు 1200 కుటుంబాల ఇళ్లు అన్ని బంధువులతో నిండాయి.



పు రవీధులు, గ్రామం, ఆలయ ప్రాంగణమంతా వేలాది మంది భక్తులచే మేళ తాళములచే, మంగళ వాయిదా ్యములచే, భజన కోలాటములతో, దైవనామ స్మరణ, కీర్తనలతో కార్యక్రమాలన్నీ ఉత్సాహభరితంగా భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ కార్య క్రమాల్లో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,ప్రముఖ సీనియర్ వైద్యులుడాక్టర్ జాస్తి సుబ్బారావు,దేవాదాయశాఖ అసిసె ్టంట్ కమీషనర్ భాస్కర్,రాష్ట్ర స్థాయి పారిశ్రామిక వేత్తలు పోశం నర్సి రెడ్డి,వీరారెడ్డి,వెంకటరెడ్డి,తహసిల్దార్ నూకలరాజేందర్‌రెడ్డి, ఎస్ఐ పరమేష్,గ్రామ కార్యదర్శి షేక్ రషీద్,కొంకపాక సుబ్రహ్మణ్యశర్మ,బొర్రా వాసు దేవాచ ార్యులు ,గోపాలాచార్యులు,తిరునగరు శ్రీనివాసా చార్యులు,కేశవాచార్యులు, నర్సి ంహాచార్యులు,గాయం గోపిరెడ్డి,పొనగండ్ల చినవీరారెడ్డి,బూదాటి వెంకటరెడ్డి,పత్తిపాటి నాగిరెడ్డి,పొనగండ్ల మహేం ద్రరెడ్డి,పత్తిపాటి చినవీరారెడ్డి, కొండా వెంకటేశ్వ ర్లు,కందిబండ చెన్నకేశవ డెవలప్‌మెంట్ సొసైటి సభ్యులు,నాభిశిల,బొడ్రాయి ప్రతిష్ట కెసిడిఎస్ కమిటి సభ్యులు,అనేక మంది వేదపండితులు, ఆలయ నిర్మాణమున కు, కార్యక్రమునకు సహకరించిన దాతలు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి



## నీటిని శుద్ధి చేయు విధానాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పపంచంలో కాలుష్యం రోజురోజుకు అధికం అయ్యి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిళ్లుతున్నది అని ముప్పు నివారణ భావితరాల శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షి ంచుటకు గాను విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలి అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు, జూన్ 5 పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన అమృత్ పథకం ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మొక్కలునాటేకార్యక్రమంలో పాల్గొని మొక్కలునాటారు, ఈ కార్యక్రమము ద్వారా మహిళ సంఘాల సభ్యులు మొక్కలు పెంచి వాటిని పరిరక్షణ చేయుట ద్వారా ఉపాధి లభిస్తున్నది అన్నారు,అనంతరం పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన గల సీవరేజ్ ట్రిట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి నీటి శుద్ధి చేయు విధానాన్ని పరిశీలించి ఇంజనీర్ లకు తగు సూచనలు చేశారు.అనంతరం మానసానగర్ రోడ్ నెంబరు4 లోని పూర్తిచేసిన రోడ్డును పరిశీలించారు.జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించిన పనులను కాంట్రాక్టర్ లు నాణ్యత తో చేయాలి అని అట్టి పనుల పై సంబంధిత అధికారులు ఫీల్డ్ పై ఉండి పనులు చేయిచాలి అని,ఫైల్ ప్రాసెసింగ్ నియమ నిబంధనల ప్రకారం ఉండాలి అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు,సూర్యాపేట పట్టణంలో డీఎం ఎఫ్ టి నిధులతో జరిగిన పనులను పరిశీలించి సంతృప్తి చెందారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ మరియు మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ పర్స రాంబాబు,మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, మున్సిపల్ ఇ.ఇ యం.కిరణ్ ,డి ఇ సత్యారావు ,పబ్లిక్ హెల్త్ డిఇ రమాదేవి,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగాండ్లశ్రీనివాస్,ఎ.ఇనరేందర్,రాజారెడ్డి,తిరుమలయ య,ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్ టీఎంసీ శ్వేత మహిళాసంఘల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు

త్రిపురారం.ప్రభాతవార్త:



రైతులు మూ స పద్ధతి వ్యవసాయ విధానాన్ని విడనాడి అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక తను వినియోగించుకుని భూసార పరీక్షలకనుగుణంగా విత్తనాలను ఎంపిక చేసుకుని పంట మార్పిడి పద్ధతులు పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జి. శివప్రసాద్, సంధ్యారాణిలు అన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వినూత్నంగా చేపట్టిన "రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు "అనే కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని రాగడపలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతోపాటు, తక్కువ యూరియాను వాడి వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు, విత్తనాల కొనుగోలులో విధిగా రసీదులను పొంది పంట కాలం పూర్తయ్యే వరకు వాటిని భద్రపరచాలన్నారు. నేలతల్లి ఆరోగ్యాన్ని పరిరక్షి ంచటం తోపాటు విరివిగా చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి వీ.నాగరాజు మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో రైతులు విధిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సైదయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

## ఆర్డీవో శేఖర్ రెడ్డి

చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవా

గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడం కోసమే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలములోని నేలపట్ల, ఖైరతాపూర్ గ్రామాలలో గురువారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులలో సదాబైనామా, మోటివేషన్, పౌతీ తదితర సమస్యల పరిష్కారం కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమాలలో మండల తహసీల్దార్ వీరాబాయి, డిప్యూటీ తహసిల్దార్ సిద్ధార్థ కుమార్, ఆర్ ఐ బాణాల రాంరెడ్డి తదితర రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

